RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 85 | బుధవారం, మే 1, 2024 | పేజీలు : 4

## రైతుబంధు ఇవ్వకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసింది: కెసిఆర్

హైదరాబాద్: రైతుబంధు ఇవ్వకుండా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్వజమెత్తారు. తనకు ఇంకా రైతు బంధు రాలేదంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను కెసిఆర్ ఎక్స్‌లో షేర్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు చేశారు. రైతు బంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఈ విషయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చేసిన ప్రకటనతోనే స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

### కేంద్రం నుంచి బండి సంజయ్ తెచ్చిందేమీ లేదు...

# రేవంత్ విమర్శల దాడి



**జమ్మికుంట:** కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ అయిదేండ్ల కాలంలో జిల్లాకు తెచ్చిందేమీ లేదని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. జమ్మికుంటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ తీరుపై విమర్శలు చేశారు. కాగా, కరీంనగర్ ప్రజలపై సీఎం రేవంత్ ప్రశంసల వర్షం కురిపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జమ్మికుంటలో జనజాతర పేరిట నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా చైతన్యవంతమైందని.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక భూమిక పోషించారని కొనియాడారు. ఉద్యమ సమయంలో కరీంనగర్ ప్రజలు కేసీఆర్‌కు అండగా ఉన్నా.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆయన ఈ జిల్లాను పట్టించుకోవలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్ అని.. ఈ సెమీస్‌లో కేసీఆర్‌ను చిత్తుచిత్తుగా ఓడించినట్టు చెప్పారు.. ఇప్పుడు ఫైనల్స్‌లో ప్రధాని మోదీని ఓడించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సీఎం రేవంత్ అన్నారు.

### బాబా రాందేవ్‌కు...

# సుప్రీం ప్రశంసలు

న్యూఢిల్లీ: ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా వ్యాపార ప్రకటనలు ఇచ్చిన కేసులో యోగా గురు రాందేవ్, ఆయన సహచరుడు బాలకృష్ణ, పతంజలి ఆయుర్వేద సంస్థ వార్తాపత్రికలలో ప్రచురించిన బహిరంగ బేషరతు క్షమాపణలో గణనీయమైన మెరుగుదల ఉందని సుప్రీంకోర్టు మంగళవారం ప్రశంసించింది.




క్షమాపణ చెప్పిన భాష తగిన విధంగా ఉందని, పేర్లు కూడా అందులో ఉన్నాయని జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం మంగళవారం సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీకి తెలిపింది. రెండవ క్షమాపణ ఎవరి ఆలోచనో తెలియదు కాని గణనీయమైన మెగరుదల ఉందని జస్టిస్ అమానుల్లా అన్నారు. మొత్తానికి అర్థం చేసుకున్నందుకు వారిని అభినందిస్తున్నామని ఆయన చెప్పారు. వార్తాపత్రికలలో ప్రచురించిన క్షమాపణ ప్రకటన అసలు ప్రతిని కోర్టులో దాఖలు చేయాలని తాము ఆదేశించినప్పటికీ ఇఫైల్ ఎందుకు చేశారని రోహత్గీని జస్టిస్ అమానుల్లా ప్రశ్నించారు. తమ ఉత్తర్వులకు అనుగుణంగా ఇది లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలా సమాచార లోపం ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే కోర్టు ఉత్తర్వులను తాను తన కక్షిదారునికి తెలియచేయడంలో కొంత సమాచార లోపం జరిగిందని రోహత్గీ ఒప్పుకున్నారు. క్షమాపణ ప్రకటన ప్రచురించిన అన్ని వార్తాపత్రికల ప్రతులను కోర్టుకు సమర్పించడానికి మరో అవకాశం ఇవ్వాలని రోహత్గీ కోరారు. ఈ పత్రాలను స్వీకరించవలసిందిగా రిజిస్ట్రీని ఆదేశించిన ధర్మాసనం కేసు తదుపరి విచారణను మే 7వ తేదీకి వాయిదా వేసింది.

### వారి కుయుక్తుల నుంచి...

# రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం

న్యూఢిల్లీ: రాజ్యాంగ మార్పులు, రిజర్వేషన్ల వ్యవహారంలో కాషాయ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ముఖ్య నేత, ఎంపీ రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భింద్‌లో జరిగిన ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, దాన్ని రద్దు చేస్తామని బీజేపీ నేత, కేంద్ర మంత్రి అమిత్ షా సహా బీజేపీ అగ్రనేతలు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. రాజ్యాంగం దేశంలోని పేద ప్రజల ఆత్మని రాహుల్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని ఏ ఒక్కరూ తాకలేరని, ఈ ప్రపంచంలో ఏ శక్తీ దాన్ని మార్చలేదని కానీ బీజేపీ నేతలు మాత్రం కలలు కంటున్నారని రాహుల్ వ్యాఖ్యానించారు. బాబా సాహెబ్‌తో పాటు బ్రిటిషర్లతో పోరాడిన వ్యక్తులు ప్రజల గొంతుకగా రాజ్యాంగాన్ని తయారు చేశారని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని చెరిపేయడాన్ని రైతులు, కార్మికులు సహించరని దాన్ని తాము కాపాడితీరుతామని స్పష్టం చేశారు. కాగా, మోదీ ప్రభుత్వం మూడోసారి అధికార పగ్గాలు చేపడితే బీజేపీ దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ సహా విపక్షాలు కాషాయ పార్టీపై ఆరోపణలు చేస్తున్నాయి. అయితే రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ సహా బీజేపీ అగ్రనేతలు పదేపదే చెబుతున్నారు.



# ఏపీలో ఎన్డీయే కూటమి మేనిఫెస్టో విడుదల

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి, టిడిపి, జనసేనలతో కూడిన ఎన్డీయే కూటమి మంగళవారం మేనిఫెస్టో విడుదల చేసింది. అందులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మూడు వంటగ్యాస్ సిలిండర్లు వంటి కీలక హామీలు ఉన్నాయి. అమరావతి సమీపంలోని ఉండవల్లిలోని నాయుడు నివాసంలో 'ప్రజా గళం' పేరుతో మేనిఫెస్టో విడుదల సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఇతర బిజెపి సీనియర్ నేతలు పాల్గొన్నారు. 'ఆడబిడ్డ నిధి' పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలవారీ రూ. 1, 500 పింఛను, యువతకు ప్రతినెలా రూ. 3, 000 నిరుద్యోగ భృతి, ప్రత్యేక నీటి పైపు కనెక్షన్‌తో పాటు ప్రతి ఇంటికి తాగునీరు వంటి ఇతర వాగ్దానాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం రైతులకు పెట్టుబడిగా రూ. 20,000 కాకుండా



'తల్లికి వందనం' పథకం కింద విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ. 15,000 అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిజెపి ఇంచార్జ్ సిద్ధార్థ్ సింగ్ కూడా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కాదు స్కాంగ్రెస్

### ఆ పార్టీ అవినీతి దేశమంతా తెలుసు : కేసీఆర్




కొత్తగూడెం: కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ వార్తా సంస్థ ఏఎన్ఐ మంగళవారం మాట్లాడారు. బస్‌యాత్రలో యాత్రలో భాగంగా కొత్తగూడెంకు బయలుదేరిన సమయంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇంత వరకు అమలు చేయలేదన్నారు. రైతుబంధుపై కాంగ్రెస్ సర్కారు మాట తప్పిందని విమర్శించారు. ఇంత వరకు రైతుబంధు ఇవ్వలేదని.. కాంగ్రెస్ సర్కారుపై అన్నదాతలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలపై తమ పోరాటం కొనసాగుతుందన్నారు. దేశంలో రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి దేశం మొత్తం తెలుసని.. కాంగ్రెస్ కాదు.. స్కాంగ్రెస్ పార్టీ అంటూ విమర్శించారు. దేశంలో పాంతీయ పార్టీల బలం పెరుగుతుందన్నారు. కేంద్ర సర్కారు ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలదే ముఖ్యపాత్ర అని స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఎక్కడుందని ప్రశ్నించారు. ఎన్డీయేకు 200కి మించి సీట్లు రావని.. కేంద్ర విచారణ సంస్థలు బీజేపీ జేబు సంస్థలుగా మారిపోయాయని విమర్శించారు. మోదీ హయంలో సంపద విదేశాలకు తరలిపోతుందని చెప్పారు. రాజకీయ లాభం కోసమే లిక్కర్ స్కాం పేరుతో పార్టీలను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ మోదీ కల్పితమని.. దేశంలోని న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాదదని.. రాజ్యాంగాన్ని మార్చడంలో తప్పులేదని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతో ప్రజలు మోసపోయారని.. 12 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల టీమ్ అన్నారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ వేర్వేరు కాదు..

# ఒకే గూటి పక్షులు

**మెదక్:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలపై వారసత్వ పన్ను విధిస్తుందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ వేర్వేరు కాదని.. రెండూ ఒకే గూటి పక్షులని, పరస్పరం సహకరించుకుంటున్నాయని అన్నారు. అమిత్ ఫేక్ వీడియోపై కూడా సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ ను కాంగ్రెస్ పార్టీ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో, ఈ పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలందరూ చూశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచ సూత్రాలతో పాలన చేస్తుందని ఎద్దేవా చేశారు. అవినీతి, అబద్ధాలు, మాఫియా, కుటుంబపాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు కాంగ్రెస్ చేస్తుందని ఆరోపించారు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలపై వారసత్వ పన్ను విధిస్తుందని అన్నారు. 'కాంగ్రెస్ తెలంగాణలో డబుల్ ఆర్ ట్యాక్స్ తెచ్చింది. వ్యాపారులు, కాంట్రాక్టర్ల దొంగదారిలో డబుల్ ట్యాక్స్ కడుతున్నారు. డబుల్ ఆర్ అంటే ఎవరో మీకు అర్థమై ఉంటుంది. డబుల్ ఆర్ ట్యాక్స్ తో బ్లాక్ మనీ ఢిల్లీకి చేరుతోంది. డబుల్ ఆర్ ట్యాక్స్ ను అడ్డుకోకపోతే సర్వనాశనం తప్పదు.



# 400 సీట్లు సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో 400 కు పైగా సీట్ల లక్ష్యాన్ని బీజేపీ సాధించి తీరుతుందని , కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ పొత్తు తమపై ఎలాంటి ప్రభావం చూపించదని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా యూపీ ప్రజలు లబ్ధి పొందుతున్నారని రాజ్‌నాథ్ చెప్పారు. కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షకు తావులేని విధంగా తాము పనిచేస్తున్నామని , ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పసలేదని తాము అమేథీ, రాయబరేలి లో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని రాజ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి ప్రజాదరణకు తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో తాను పర్యటించానని, ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు.



**రిజర్వేషన్లు కొనసాగుతాయి**

భారత సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంతర్భాగమని, అవి యథాతథంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. రాజ్‌పుత్ ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. రిజర్వేషన్లు ఉన్నాయి. అలాగే ఉంటాయి అని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ అసహనంతో...

# అసత్య ప్రచారాలు

### : అమిత్ షా



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అవాస్తవాలు ప్రాచారం చేస్తోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. తనపై వచ్చిన ఫేక్ వీడియోలకు అమిత్ షా రీకౌంటర్ ఇచ్చారు. తన మాటలను వక్రీకరించి కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ అసహనంతో బిజెపిపై అసత్య ప్రచారాలు చేస్తుందని ధ్వజమెత్తారు. అసహనంతోనే ఫేక్ వీడియోలను కాంగ్రెస్ తయారు చేస్తోందన్నారు. మతపరమైన రిజర్వేషన్లు ఇచ్చేందుకు బిజెపి వ్యతిరేకం అని, తమ పార్టీ నినాదాలను కాంగ్రెస్ నేతలు వక్రీకరిస్తున్నారని, భారీ విజయంతో మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# అమెరికా స్వప్నం ఇప్పుడు అంత సులువు కాదు!

'అవకాశాల పురిటిగడ్డ'గా పేరుగాంచిన అమెరికాలో ఇప్పటికీ అదే వాతావరణం ఉన్నదా? ఈ ప్రశ్నకు అంత సులువుగా సమాధానం చెప్పలేని పరిస్థితి నేడు ఆ దేశంలో నెలకొని ఉన్నది. అమెరికాకు తరలి వచ్చే భారతీయ యువత ఆ దేశ వాస్తవిక పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకున్నాకనే ఒక నిర్ణయం తీసుకోవటం మంచిది. ఇండియాలో ఇంజినీరింగ్ చదివే ప్రతి కుర్రాడికీ అమెరికాలో మంచి అవకాశం వస్తే వెళ్లి ఉద్యోగం చేయాలనే కోరిక ఉంటుంది. చదువుకునే రోజుల నుంచీ ఆ దిశగా ప్రయత్నాలు ఎక్కుపెడతారు. మామూలు పరిస్థితుల్లో అయితే ఇది మంచి స్వప్నమే. కానీ ఇప్పుడు అమెరికాలో ఐటీ కొలువు అనేది కష్టసాధ్యంగా మారింది. అమెరికాలో ఐటీ ఉద్యోగ వాతావరణాన్ని, పర్యవసానాల్ని దగ్గరి నుంచి గమనిస్తున్న వ్యక్తిగా ఔత్సాహిక ఇంజినీర్లకు చెప్పగలిగిన మాట ఒక్కటే హెచ్-1బీ వీసా వచ్చినంత మాత్రాన అమెరికా బయల్దేరేందుకు తొందరపడవద్దు! నేడు అమెరికాలో పనిచేస్తున్న వారే వేల సంఖ్యలో ఉద్యోగాలను కోల్పోతున్నారు. కొత్త వారికి ఉద్యోగాలు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఐటీ మినహా తతిమ్మా రంగాలు బాగానే వృద్ధిలో ఉన్నాయి. భారతీయ యువతరానికి అత్యంత ఆకర్షణీయమైన ఐటీ రంగం మాత్రం కుదేలైపోయింది. కరోనా అనంతర వాతావరణంలో ఇంత తీవ్రంగా ఐటీ రంగం దెబ్బతిన్నది ఎన్నడూ లేదని నిపుణులు చెబుతున్నారు. దీని పర్యవసానాలు ఇబ్బందికరంగా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే హెచ్-1బీతో ఇక్కడకు వచ్చి, భారీ ప్యాకేజీలున్న ఉద్యోగాలు సంపాదించి, ఆ ధైర్యంతో లోనుతో సొంత ఇల్లు కల తీర్చుకున్న వాళ్లు ఇప్పుడు వాయిదాలు కట్టడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఐటీ ఉద్యోగ వాతావరణం ఊహించినట్టుగా లేకపోవడం వలన కొత్త దంపతుల మధ్య కలహాలు ముదురుతున్నాయి. హెచ్-1బీ ఉన్నది కదాని అమెరికాకు వచ్చేసే మధ్యతరగతి భారతీయ కుటుంబాలకు చెందిన యువతీ యువకులు ఇక్కడ ఉద్యోగాలు దొరక్క, ఇంటి నుంచి ఆర్థికంగా జరుగుబాటు అందక అనేక ఇతర పనుల్లోకి దిగుతున్నారు. హెచ్-1బీ వీసా ద్వారా వచ్చినవారు తమ ప్రాజెక్ట్ అయిపోయినట్లయితే 60 రోజులకు మించి అమెరికాలో ఉండడానికి అవకాశం ఉండదు. కానీ వివిధ కన్సెల్టెన్సీ కంపెనీల ద్వారా ఇక్కడ ఉద్యోగాలు దక్కించుకుంటున్న వారికి ఒక సౌకర్యం ఉంది. భారతదేశానికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించినంత వరకు ఎక్కువ కన్సల్టెన్సీ కంపెనీలు తెలుగువారివే. ఇది మన హెచ్-1బీ వీసాదారులకు కలిసి వస్తున్న అంశం. ఎలాగంటే ఒకవేళ వారికి ప్రాజెక్ట్ అయిపోయినప్పటికీ ఈ కంపెనీలు వారిని పేరోల్స్ నుంచి తొలగించకుండా ఇన్సూరెన్స్ కూడా కొనసాగిస్తున్నాయి. అందువల్ల వారు కొత్త ప్రాజెక్టు చూసుకోవడానికి వీలు కలుగుతోంది. ఇక్కడ గమనించాల్సిన సంగతి ఏంటంటే ఇటువంటి సందర్భాలలో అమెరికన్ యాజమాన్యంలో ఉన్న కన్సల్టెన్సీలకు సంబంధించినంత వరకు ప్రాజెక్టు అయిపోయిన తర్వాత వాళ్లు 60 రోజుల లోపు దేశాన్ని ఖచ్చితంగా విడిచి వెళ్లిపోవాలి. ఈ గడ్డు పరిస్థితిలో భారతీయ యువత స్వయం కృతాపరాథం కూడా కొంత ఉంది. కోవిడ్ సమయంలో అమెరికన్ కంపెనీలు పెద్దఎత్తున రిక్రూట్‌మెంట్ చేపట్టాయి. ఈ అవకాశాన్ని భారతీయ విద్యార్థులు అడ్డదారుల్లో కూడా వినియోగించుకున్నారు. నకిలీ సర్టిఫికెట్లు పెట్టి ఉద్యోగాలు పొందినవారు కొల్లలుగా ఉన్నారు. విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం అన్నింటిలోనూ నకిలీ సర్టిఫికెట్లే. కానీ పనిలో చేరిన తర్వాత వారిలోని డొల్లతనం బయటపడింది. పనికి సరిపడిన జ్ఞానం, నైపుణ్యం వారి వద్ద లేకుండా పోయాయి. చివరకు భారతీయ విద్యార్థులు అంటేనే అనుమానంతో చూసే పరిస్థితి ఏర్పడింది. ఇది ఇప్పుడు కొత్తగా ఉద్యోగాలు ఆశిస్తున్న వారికి ఇబ్బందిగా పరిణమించింది. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికా రావాలనుకునే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవాలి. ఒకవేళ వారు పనిచేసే కంపెనీ స్పాన్సర్ చేసినట్లయితే వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండకపోవచ్చు. అలాగాక సాధారణ కన్సల్టెన్సీల ద్వారా హెచ్-1బీ వీసాతో అమెరికాకు రావడం మంచి నిర్ణయం కాకపోవచ్చు. ముఖ్యంగా భారతదేశంలో ఇప్పటికే ఉద్యోగాలలో ఉన్నవారు కొందరు ఆ ఉద్యోగాలను వదిలేసి ఇక్కడకు వస్తున్నారు. ఇక్కడ ఉద్యోగాలు దొరక్క, దొరికిన ఉద్యోగాల్లో స్థిరత్వం లేక మానసిక ఒత్తిడికి లోనవటంతో పాటు, అనేక ఆర్థిక ఇబ్బందులు కూడా పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారాలు పరిమితంగానే ఉన్నాయని చెప్పాలి. ముందుగా హెచ్-1బీ వీసాల మీద అమెరికా వస్తున్నవారికి వారి ఎంప్లాయర్ నుంచి పూర్తి మద్దతు ఉండాలి. ఈ క్లిష్ట సమయంలో ఎంప్లాయర్లు ఇతర కంపెనీలలోనైనా ఉద్యోగాలు చూసిపెట్టగలగాలి. ఏఐ వంటి సాంకేతికత నేపథ్యంలో చాలా ఉద్యోగాలు ప్రమాదంలో పడుతున్నాయి. సాంకేతికంగా వచ్చే ప్రతి మార్పునకు ఉద్యోగార్థులు అప్?డేట్ అవుతూ ఉండాలి. తమను తాము ఉత్తమ ప్రమాణాలతో ఎప్పటికప్పుడు నవీకరించుకుంటూ ఉంటే ఉద్యోగాలకు ప్రమాదం ఉండదు. అవకాశాలు పొందడం కూడా సులువు అవుతుంది.

## మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో....

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**శామీర్ పేట, (గరుడ వార్త) :** సునీత మహేందర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నెరవేరుస్తారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం తూముకుంట మున్సిపల్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ ముమ్మర ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కేవలం మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశారని, మిగతా గ్యారంటీలను సైతం తూచా తప్పకుండా అమలు చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ చేతు గుర్తుకు ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంటింటికి వీధి వీధికి తిరుగుతూ సునీతమహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధి మరింత జరుగుతుందని తెలిపారు. మిగతా హామీలను దశల వారీగా అమలు చేస్తారని, ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ప్రజలకు వివరిస్తూ, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి కి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఉమ్మడి శామీర్ పేట్ మండల మాజీ జెడ్పీటీసి బాలేశ్, కౌన్సిలర్ మధుసుదన్ రెడ్డి, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు టి.మురళి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వి. మురళి గౌడ్, లక్ష్మినారాయణ, హరిగోపాల్, కోండల్ రెడ్డి, జాఫర్, నాగమణి, జగదీష్ గౌడ్, సాయి మనీశ్, రాజు, శేశాంత్, గురుప్రసాద్, దర్శన్ గౌడ్, బాల్ రాజు, రమేష్, జగన్, బిక్షపతి, బాబు, వేణుగోపాల్ రెడ్డి, ప్రదీప్, మధుసూదన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, పాండు, యాదగిరి, భూపాల్ రెడ్డి, బాబు, మధు రెడ్డి, శ్రావణ్, భాను, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, సాయిరాం, వంశీ, కరణ్, జై సాయి, భరత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

**శామీర్ పేటలో...**

మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంకేంటి ప్రచారం చేశారు. మండలం కేంద్రం శామీర్ పేటలో ఇంటింటికి, వీధి వీధికి తిరుగుతూ ముమ్మర ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ యాదవ్, మహేందర్ యాదవ్, అశోక్, సాయిబాబు, ఆంజనేయులు, బలరాం, శ్రీను, సోనీ, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధ్యత గల పౌరులుగా సి విజిల్ యాప్‌ను వినియోగించి ఎన్నికల అక్రమాలను అరికట్టేందుకు ముందుకు రండి

**- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్**



**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త):** బాధ్యతగల పౌరులుగ ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘన పై ఫిర్యాదు చేయాలనుకుంటే సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ రూపొందించిన సి -విజిల్ ను మొబైల్ లోయాప్ లో గూగుల్ పే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని,మొబైల్ నందు నెంబర్ ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి తదుపరి ఓటిపి వస్తుందని దానిని నమోదు చేస్తే సి -విజిల్ యాప్ సిద్ధమైనట్లే అని, దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చని ఎన్నికల అధికారి అన్నారు. ఎన్నికల నియమావళి కి భిన్నంగా ఉన్న దేనిపైన అయిన ఫిర్యాదు చేయొచ్చని సి- విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లనుప్రలోభ పెట్టిన,మద్యం సరఫరా చేసిన,నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసిన, లెక్కకు మించిన ఖర్చు చేసిన, మతపరమైన ప్రసంగాలు చేసిన, ఫిర్యాదులు తాజాగా ఫోటోలు తీసి మరియు వీడియోలు, ఆడియో రికార్డ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫోటో లేదా వీడియో, తీసి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. 100 నిమిషాల లోపే ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేసిన ఫిర్యాదులను చేసిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్ కు తెలుస్తుందని,తదుపరి ఐదు నిమిషాలలోపు క్షేత్ర పరిశీలన అధికారి అయిన ఎఫ్.ఎస్. టి బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలమునకు చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో వివరాలు సేకరిస్తారు తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు సి విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను, గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. సి-విజిల్ లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయాలని,తీరా ఆ ప్రదేశానికి చేరుకునే లోపు ఆధారాలు లేకుండా ఉండటం వలన సమయం వృధా చేయటం జరిగిందని, క్రితం లో ఇలాంటి పొరపాట్లు గమనించడం జరిగిందన్నారు. కావున ఆధారాలు పక్కా రుజువులతో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేయాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఈ రోజు వరకు సి- విజిల్ యాప్ ద్వారా 40 కేసులు పరిష్కరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

# ఈటెల రాజేందర్ గెలిపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఈటెల కోడలు క్షమిత


**శామీర్ పేట, (గరుడ వార్త) :** మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం ఆయన కోడలు క్షమత శామీర్ పేట ఉమ్మడి మండలంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం






నిర్వహించారు. మండలం కేంద్రం శామీర్‌పేట గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి ఆమె ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మూడవసారి మోడీని దేశ ప్రధానిగా చూడాలని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారని ఆమె తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పార్టీ ఏదైనా మంచి మనసున్న మనిషి ఈటలను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని చేతులు జోడించి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుదర్శన్, మైసయ్య, రమేష్ యాదవ్, యాదగిరి, పవన్ గౌడ్, శివ, ఆర్ వి నారాయణ, సాయి గౌడ్, శ్రీకాంత్ , రాజు, సరస్వతి, సునీత నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ





**శామీర్ పేట, (గరుడ వార్త) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం తరపున అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# 87.53 శాతం పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన శామీర్ పేట మండల పదవ తరగతి విద్యార్థులు



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఉమ్మడి శామీర్ పేట మండల పరిధిలోని విద్యార్థులు పదో తరగతిలో 87.53 శాతం ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం 10వ తరగతి ఫలితాలను ప్రభుత్వం వెల్లడించింది. ఉమ్మడి మండలంలో 1387 మంది పరీక్షలను రాశారు. ఇందులో 3 విద్యార్థులు పరీక్షలకు ఆబ్సెంట్ కాగా 173 మంది విద్యార్థులు పరీక్షల్లో ఫెయిలయ్యారు. 1214 మంది విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. అలియాబాద్ జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రజిత అత్యధికంగా 9.7 జిపిఏను సాధించింది. తూముకుంట జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన లీనా శ్రీ 9.3 జిపిఏ పాయింట్లను సాధించింది. తూముకుంట పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు 9.3 జిపిఎస్ సాధించిన లీనా శ్రీ ని, ఆమె తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తల ముమ్మర ప్రచారం




**శామీర్ పేట, (గరుడ వార్త ) :** మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట గ్రామంలో వీధి వీధికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తానని చెప్పి వాటిని తుంగలో తొక్కి పార్లమెంట్ ఓట్లు అడుగుతుందని విమర్శించారు. టిఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపిస్తే పోరాట పట్టినతో ముందుకు వెళ్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట ఎంపీపీ ఎల్లుబాయి, బీఆర్ఎస్ నాయకులు సరసం మోహన్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, హనుమాన్ దాస్, నర్సింగరావు, రవీందర్, హరి శంకర్, రమేష్, తాడం బాబు, బి. వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరుడ వార్త




# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్, కంకెర్ జిల్లాలో సరిహద్దుల్లోని అడవుల్లో మంగళవారం భద్రతా దళాల ఎదురుకాల్పులలో ముగ్గురు మహిళలతోసహా 9 మంది నక్సలైట్లు మరణించారు. గత 15 రోజుల్లో భద్రతా దళాల ఎదురుకాల్పులలో ఇంత పెద్ద సంఖ్యలో నక్సలైట్లు మరనించడం ఇది రెండవసారి. రాష్ట్రంలో జరుగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఇదో భారీ విజయమని ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ఒక వీడియో సందేశంలో తెలిపారు. నక్సలైట్లకు గట్టి పట్టు ఉన్న ప్రాంతంగా భావించే అభూజ్‌మడ్‌లోని టేక్‌మెట, కాకూర్ గ్రామాల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో ఉదయం 6 గంటలకు కాల్పుల పోరు జరిగిందని పోలీసులు తెలిపారు. నక్సల్ ఏరివేత కోసం జిల్లా రిజర్వ్ గార్డు(డిఆర్‌జి), ప్రత్యేక టాస్క్ ఫోర్స్(ఎస్‌టిఎఫ్) సంయుక్తంగా గాలింపు జరిపినపుడు ఈ ఘటన జరిగిందని వారు చెప్పారు. గాలింపు చర్యలు సోమవారం రాత్రి ప్రారంభం కాగా అభూజ్‌మడ్ ప్రాంతంలో మంగళవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగిందని రాష్ట్ర హెూం శాఖను కూడా నిర్వర్తిస్తున్న డిప్యూటీ ముఖ్యమంత్రి శర్మ తెలిపారు. ముగ్గురు మహిళలతోసహా 9 మంది నక్సలైట్లు ఎదురుకాల్పులలో హతమయ్యారని, వారి మృతదేహాలను స్వాధీనం బలగాలు స్వాధీనం చేసుకున్నాయని ఆయన చెప్పారు. ఈ కాల్పుల పోరులో భద్రతా దళాలకు ఎటువంటి హాని జరగలేదని ఆయన వివరించారు. ఘటనా స్థలి నుంచి ఒక ఎకె 47 తుపాకీ, ఆయుధాలు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్‌ను గొప్ప విజయంగా అభివర్ణించిన శర్మ భద్రతా సిబ్బందిని అభినందించారు. నక్సలైట్లు ఆయుధాలు వదలిపెట్టి జన జీవన ప్రవంతిలో కలవాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. చర్చల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలని ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటోందని, నక్సల్స్‌కు చెందిన పెద్ద దళం కాని చిన్న దళం కాని వీడియో కాల్ ద్వారా లేదా మధ్యవర్తి ద్వారా చర్చలు జరపాలని భావిస్తే తాము అందుకు సిద్ధమని, వారికి మెరుగైన పునరావాస ప్యాకేజ్ అందచేస్తామని కూడా శర్మ ప్రకటించారు. జన జీవన స్రవంతిలో కలవాలని వారిని కోరుతున్నానమని, బస్తర్‌లో శాంతి నెలకొని ఆ ప్రాంతం అభివృద్ధి చెందాలని తాము ఆశిస్తున్నామని ఆయన తెలిపారు. కాగా..మరణించిన నక్సలైట్ల వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. తాజా సంఘటనతో కలిపి ఈ ఏడాదిలో ఇప్పటివరకు బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 88 మంది నక్సలైట్లు మరణించారని పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 16న కంకెర్ జిల్లాలో జరిగిన భద్రతా దళాల ఎదురుకాల్పులలో 29 మంది నక్సలైట్లు మరణించారు.

# పన్నూపై హత్యాయత్నం.. వాషింగ్టన్ పోస్ట్ కథనంపై భారత్ ఘాటు స్పందన



న్యూఢిల్లీ : సిక్కు వేర్పాటువాద నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపై అమెరికాలో జరిగిన హత్యాయత్నంలో గూఢచర్య సంస్థ 'రా' అధికారి ప్రమేయం ఉందని పేర్కొంటూ వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ప్రచురించిన కథనంపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. దానిపై మీడియా అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ సమాధానం ఇచ్చారు. "ఒక సున్నితమైన అంశంపై ఆ నివేదిక నిరాధారమైన, అనవసర ఆరోపణలు చేస్తోంది. వ్యవస్థీకృత నేరగాళ్ల, ఉగ్రవాదులు, ఇతరుల నెట్‌వర్క్‌లపై యూఎస్ ప్రభుత్వం అందించిన భద్రతా సమస్యలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. అది దర్యాప్తు కొనసాగిస్తోంది. అలాంటి సమయంలో ఇలాంటి ఊహాజనితమైన, బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చవు." అని తీవ్రంగా మండిపడ్డారు. అమెరికా లోని సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె) ప్రతినిధి గురుపత్వంత్ సింగ్ ఖలిస్థానీల కీలక నేత. భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. అమెరికాలో ప్రాణాంతక ఆపరేషన్‌ను భారత గూఢచార సంస్థ నిర్వహించడంపై అగ్రరాజ్య అధికారులు విస్మయం వ్యక్తం చేశారని ఆ కథనం పేర్కొంది. అయితే అమెరికా నిఘా విభాగాలు పన్నూపై హత్యాయత్నాన్ని అడ్డుకున్నాయని తెలిపింది. అలాగే ఆ 'రా' అధికారి పేరు విక్రమ్ యాదవ్‌గా పేర్కొంది. భారత ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితమైన అంతర్గత బృందానికి ఈ ప్లాన్ తెలుసునని వ్యాఖ్యానించింది.

# మనుగడకే గురిపెడుతున్న మానసిక యుద్ధం..!




ఉదరగొట్టుట అనే ప్రాపగాండాకు అనుబంధ ఫలితాలు అనే సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి. జనంలో భయభక్తులను పెంచుకోవడానికి నాయకుడు ఇంద్రుడు చంద్రుడు వీరుడు శూరుడు అని ప్రచారం చేస్తారు. అట్లా చేయగా చేయగా, నిజమే కాబోలు అని ప్రతినాయకుడు అనుకుంటాడు, అంతేకాదు, నిజంగా తాను అరివీర భయంకరుణ్ణేమో అని ప్రచార నాయకుడు కూడా నమ్మడం మొదలుపెడతాడు. ఇతరుల మీద కమ్మే మాయపొర ఎంతో కొంత తమని కూడా మత్తులో ముంచుతుంది. నరేంద్రమోదీ, ఆయన పార్టీ వారు సామాన్యులు కాదు. ఉత్సాహం, వ్యూహం, ముందుజాగ్రత్త అన్నీ తగుపాళ్లలో ఉన్న మేధాబృందం వారికి ఉన్నది. తమ లక్ష్యసాధన గురించి జాగరూకత ఎంత ఉన్నప్పటికీ, రేపు కూడా తమదే అధికారం, పరమాధికారం అన్న బేఖాతరుదర్పం కూడా వారిలో తరచు పొడుచుకు వస్తోంది. పొగరుగా కనిపించే ఆ ధీమా కూడా వారి చేతిలో ఒక రాజకీయ పాచికే! మొన్న ఆదివారం నాడు కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. సాధారణ ఎన్నికలకు ముందు అదే చివరి సమావేశం. మంత్రులు ఎన్నికల ప్రచారాల్లో ఎట్లా ఉండాలి, ఏమేమి జనాలకు చెప్పాలి వంటి సుద్దులు ప్రధానమంత్రి తన సహచరులకు చెప్పారు. అది సరే. మరోసారి అధికారంలోకి వచ్చాక మొదటి వందరోజుల కాలంలో ఏమి చేయాలో మోదీ చర్చించారట. తన ప్రభుత్వమే వస్తుందని, తాను ప్రధాని అవుతానని అనుకోవడం ఓకే. సంభావ్యత అధికంగా ఉన్న విషయం అది. కానీ, ఈ మంత్రివర్గమే ఉండకపోవచ్చు కదా? అయినా, ప్రస్తుతం ఇంత హడావిడి నడుస్తుండగా, నూతన ప్రభుత్వమూ నూరురోజులూ అన్న మేధోమథన కార్యక్రమం ఎందుకు? వికసిత భారతాన్ని సాధించాలనే లక్ష్యం ప్రధానమంత్రిని ఆత్రుత పెడుతోంది అనుకుందాం, అందుకు సమయం సందర్భం చూసుకోనక్కరలేదా? నిజంగా, ఆ అంశం గురించి చర్చించడంలో పెద్ద విశేషం ఏమీ లేదు. అట్లా చర్చించినట్టు బయటకు చెప్పుకోవడంలోనే అసలు కిటుకు ఉన్నది. విశ్వసనీయవర్గాల ద్వారా బయటకు పొక్కిన ఆ రహస్యం ద్వారా ప్రతిపక్షాలు ఏమి అనుకోవాలంటే, మోదీ గారు గెలవడమే కాదు, మరో హయాం పాలన కూడా ఆరంభించారు, భవిష్యత్తు వర్తమానంలోకి చొచ్చుకు వచ్చేసింది, అని. ఇక ప్రజలు ఏమి అనుకోవాలంటే, చూశారా, మోదీ ఎప్పుడూ దేశ వికాసం కోసమే ఆలోచిస్తారు, ఆయన ప్రత్యర్థులే రాజకీయాలు చేస్తున్నారు, అని. ప్రతిపక్షాల మీద మానసికయుద్ధంలో మోదీ బ్రహ్మాస్త్ర ప్రయోగం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తోనే మొదలయింది. సాధారణంగా, ఇటువంటి బడ్జెట్‌లు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రూపొందుతాయి. చాలాసార్లు, ప్రభుత్వాలకు తామే మళ్లీ గెలుస్తామన్న నమ్మకం నూటికి నూరుపాళ్లు ఉండదు. అందుకని, ఎన్నికల ప్రయోజనాల కోసం బడ్జెట్‌లో యథేచ్ఛగా వరాలు, వాగ్దానాలు గుప్పిస్తారు. తాము తిరిగి అధికారంలోకి వస్తే అవన్నీ అమలుచేస్తామన్న వాగ్దానం ఆ బడ్జెట్ ఇస్తుంది. కానీ, మోదీ ప్రభుత్వం 2024 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఏ మాత్రం 'జనాకర్షణ' లేని విధంగా రూపొందించింది. తామే తిరిగి అధికారంలోకి వస్తామని అనుకుంటున్నారు కాబట్టి, అమలు చేయగలమా లేదా అన్న విచికిత్స వారి మీద పనిచేసింది. ప్రజల ఆధ్యాత్మికతను సంతృప్తిపరచడం ద్వారా ఎన్నికలను గెలవబోతున్నప్పుడు, భౌతిక అవసరాల గురించిన పెద్ద పట్టింపు అవసరం లేదన్న నిశ్చింతా వారికి ఉంది. తరువాతి పదవీకాలం కూడా తమదే అని అధికారపక్షం తమ ప్రత్యర్థులకు తేల్చిచెప్పింది. మీకేమీ తాయిలాలు ఇవ్వకపోయినా సరే, మీరు మమ్మల్ని గెలిపించడం కంటె మరేమీ చేయలేరు అని కూడా ప్రజలకు చెప్పింది. తెలంగాణలో కూడా అదే మానసిక యుద్ధతంత్రం నడుస్తున్నది. లోక్‌సభ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ అంతరించిపోతుందని బీజేపీ అంటుంది. ఆరునెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడిపోతుందని బీఆర్ఎస్ అంటుంది. బీజేపీ బీఆర్ఎస్ కలిసే ఉన్నాయని అసెంబ్లీ ఎన్నికల నాటి పాతపాటే కాంగ్రెస్ పాడుతుంది. ఎన్నికల ప్రచారానికి ఏవో వివాదాంశాలు అవసరం అవుతాయి. కానీ, తెలంగాణలో ఉన్న ప్రస్తుత వాతావరణం, ప్రభుత్వాల, పార్టీల మనుగడలనే చర్చలోకి తెచ్చింది. జాతీయ రాజకీయ సమరంలో తలపడుతున్న రెండు జాతీయపార్టీలు, మొన్నటిదాకా పదేళ్లు అధికారంలో, మరో పదమూడేళ్లు ఉద్యమంలో ఉన్న ప్రాంతీయపార్టీ, తమ తమ శక్తియుక్తులన్నిటిని ఉపయోగించి, ఎన్నికల గండాన్ని దాటడానికి ప్రయత్నిస్తున్నాయి. నిజానికి, ఈ ఎన్నికలు బీజేపీకి గండం కావు. ఈ ఎన్నికల ఫలితాల వల్ల కొత్తగా ఏ నష్టమూ పొందనిది బీజేపీ ఒక్కటే. ప్రస్తుతం ఉన్న స్థానాలను నిలుపుకున్నా చాలు. కాంగ్రెస్ అనుకూలత నేపథ్యంలో కూడా తన బలాన్ని కాపాడుకున్నట్టు అవుతుంది. అదనంగా స్థానాలు గెలుచుకుంటే, పురోగమిస్తున్నట్టు లెక్క. సగానికి పైగా గెలిస్తే, ఆపైన తిరుగుండదు. ఉన్న సీట్లకు తగ్గితే కూడా, అర్థం చేసుకోదగ్గ పరిణామమే తప్ప, పెద్ద పతనం కాదు. కాబట్టి, బీజేపీ ఒక సౌకర్యవంతమైన స్థితినుంచి పోరాటంలోకి దిగుతోంది. దాని ప్రయత్నం అంతా మెరుగుదల కోసమే. ఆ మెరుగుదల వస్తే, రాష్ట్ర రాజకీయాలను కూడా మలుపుతిప్పగలిగిన పరిణామాలకు అవకాశం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరిస్థితి అట్లా లేదు. వాటికి జీవన్మరణ సమస్య. అసెంబ్లీ విజయానికి తగినట్టు, అంతకు మించి విజయాలు రాకపోతే, రేవంత్ రెడ్డికి అధిష్ఠానం దగ్గర రేటింగ్ తగ్గవచ్చు, లేదా, ఇంటిపోరు అధికం కావచ్చు. తమకు మంచి గెలుపు రావడం ఒక్కటే సరిపోదు, బీఆర్ఎస్‌కు అనూహ్యమైన విజయాలు ఏమీ రావు కానీ, బీజేపీకి అదనపు బలం సమకూరకూడదు. కాంగ్రెస్ పది గెలిచి, తక్కినవి బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం దక్కించుకుంటే ఓకె. అట్లా కాకపోతే, అదనపు గెలుపులతో బీజేపీలోకి వలసలు పెరిగిపోతాయి. కొందరు నిబద్ధులు ఉన్న మాట నిజమే కానీ, బీఆర్ఎస్ శా??సన?సభ్యులు అనేకులు తమకు ఉన్నచోట భవిష్యత్తు లేదన్న చింతలో పడిపోయారు. వారికి సహజంగానే బీజేపీ ఒక ఆకర్షణీయ గమ్యంగా కనిపిస్తుంది. ఇక అప్పుడు, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు అనుమతించాలన్న తాత్విక ప్రశ్న బీజేపీ ఢిల్లీ పెద్దలలో తలెత్తవచ్చు. బీఆర్ఎస్‌ది ప్రస్తుతానికి దయనీయ పరిస్థితే. లోక్‌సభ ఎన్నికలలో ప్రచారాంశమే లేని పార్టీ ఇది. కాంగ్రెస్‌కు ఓటు వేయడానికి అయినా, బీజేపీకి వేయడానికి అయినా ఓటరుకు తగిన కారణాలున్నాయి. మరి బీఆర్ఎస్ ఎంపీలు ఢిల్లీకి పోయి ఏమి సాధిస్తారు? అట్లాగని, ఎన్నికలను వదులుకోలేరు. మొన్నటి ఎన్నికలలో బలం చూపిన చోట్ల అయినా, ఎంపీలను గెలిపించుకోవాలి. లేకపోతే, ఎమ్మెల్యేల బలగాన్ని నిలుపుకోవడం కష్టం. కానీ, గత పదేళ్ల దాని పరిపాలనా కాలాన్నే కాంగ్రెస్ వివాదాస్పదం చేస్తున్నది. ఇంకా నాలుగున్నరేండ్ల కాలం ఎడారిలాగా కనబడుతుంటే, పార్టీ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. కాంగ్రెస్ నుంచి, బీజేపీ నుంచి కూడా బీఆర్ఎస్ వేట ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. బీజేపీ మీద కాకుండా, రేవంత్ రెడ్డి తన అస్త్రాలన్నిటినీ బీఆర్ఎస్ మీద ఎందుకు గురిపెడుతున్నట్టు? బీఆర్ఎస్ లక్ష్యం కూడా రేవంత్ మాత్రమే ఎందుకు అవుతున్నారు? బీఆర్ఎస్ నుంచి సిద్ధంగా ఉన్న వలసలను కాంగ్రెస్ ఎందుకు ఆపుతున్నది? అదనపు బలాన్ని సమకూర్చుకుని, ఆత్మవిశ్వాసంతో లోక్‌సభ ఎన్నికలకు వెళ్లకుండా, దిగువశ్రేణి నేతల వలసలతోనే ఎందుకు తృప్తి చెందుతున్నట్టు? ఎన్నికల తరువాత బలం పెంచుకుందామనుకుంటున్నారేమో కానీ, అప్పటికి బీఆర్ఎస్ శిబిరంలో ఎవరైనా మిగులుతారా? ప్రధానమంత్రి పర్యటనలో రేవంత్ వ్యవహరించిన తీరు కాంగ్రెస్‌కు లాభమా? నష్టమా? తెలంగాణ అస్తిత్వ స్పృహ రేవంత్‌లో కనిపించడం లేదన్న విమర్శ బీఆర్ఎస్ తిరిగి ఉద్యమ ఉద్వేగాలను ఆశ్రయించనున్నట్టు సూచిస్తోందా? మోదీ చెప్పిన సర్జికల్ స్ట్రయిక్ అంతరార్థమేమిటి? ఇంతకీ, లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణలో ప్రధాన పోటీ ఏ రెండు పార్టీల మధ్య? ఇవన్నీ తెలంగాణ రాజకీయరంగాన్ని కుదిపివేస్తున్న ప్రశ్నలు. తమ పార్టీ మిగులుతుందా లేదా అన్న ఆందోళనలో ఒక పార్టీ, తమ ప్రభుత్వానికి గండం ఉందేమోనన్న భయంలో మరో పార్టీ సతమతమవుతున్నాయి. ఆ కలవరాన్ని మరింతగా పెంచిపోషిస్తూ బీజేపీ తమాషా చూస్తున్నది. ప్రతిపక్షాల మధ్య ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల్చి, పబ్బం గడుపుకోవాలని కేసీఆర్ ప్రయత్నించారు.

# కుల సంఘాలే టార్గెట్...!

**కాగజ్‌నగర్ :** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీలు కుల సంఘాల ఓట్లపై దృష్టిసారిస్తున్నాయి. ఈ క్రమంలో కుల సంఘాలే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. ఆదిలాబాద్ పార్లమెంటు సెగ్మెంటు పరిధిలో ఎస్టీ ఓటర్ల తర్వాత అత్యంత కీలక మారింది బీసీ ఓటు బ్యాంకు. దీంతో ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు బీసీ, ఎస్సీ ఓటర్లను లక్ష్యంగా చేసుకొని వారిని ఆకట్టుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూరు, ఆసిఫాబాద్ నియోకవర్గాల్లో బీసీ ఓటుబ్యాంకు గణనీయంగా ఉన్న సామాజికవర్గాలను లక్ష్యంగా చేసుకొని అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. ఇక బీఆర్ఎస్‌పార్టీ గతంలో తాము చేసిన కుల సంఘాలకు కేటాయించిన నిధులు, అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ నాయకులు కులసంఘాల నాయకులతో మంతనాలు జరుపుతున్నారు. జిల్లాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన కోనేరు కోనప్ప ఎన్నికల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవటంతో బీఆర్ఎస్‌కు షాక్ తగిలినట్లయింది. ఈ క్రమంలో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకొని ఆ పార్టీ క్యాడర్‌ను తమ వైపు ఆకట్టుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. మరోవైపు ఉన్న క్యాడర్‌ను చేజారి పోనీయకుండా కాపాడుకునేందుకు ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆ పార్టీ నుంచి బరిలోకి దిగిన మాజీఎమ్మెల్యే ఆత్రం సక్కు ఈ జిల్లా వారే కావటంతో ఈ రెండు నియోజకవర్గాల్లో మెజార్టీ సాధించాలన్న లక్ష్యంతో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే రేయింబవళ్ల తేడా లేకుండా కుల సంఘాల నాయకులను కలుస్తున్నారు. కొత్తగా కాంగ్రెస్‌లోకి చేరిన కోనప్ప సిర్పూరు నియోజకవర్గంలో అధిక మెజార్టీ సాధించి తన సత్తాచాటాలని భావిస్తున్నారు. అలాగే సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ చరిష్మాతో బీజేపీ పట్ల ఉన్న క్రేజ్‌ను కొనసాగిస్తూ సిర్పూరులో మరింత పట్టు సాధించి బీజేపీకి మెజార్టీ ఓటు బ్యాంకు పెంచేలా ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.

# జోరుగా నకిలీ విత్తనాల దందా....!



**మంచిర్యాల :** పత్తి సీజన్ ప్రారం భానికి ముందే నకిలీ పత్తి విత్తనాలను (నిషేధిత బీటీ3) అమ్మేందుకు వ్యాపారులు సిద్ధమయ్యారు. జిల్లాలో కొందరు వ్యాపారులు పక్క రాష్ట్రాల నుంచి వాహనాల ద్వారా నకిలీ పత్తి విత్తనాలను దిగుమతి చేసుకుం టున్నారు. వాటిని ఎవరికి అనుమానం రాకుండా మామిడితోటల్లో, ఇండ్లలో, రహస్య ప్రదేశాల్లో నిల్వ చేస్తున్నారు. పత్తి సీజన్‌లో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారుల నిఘా ఉంటుందని ముందుగానే తరలించి రైతులకు విక్రయిస్తున్నారు. యేటా నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వ్యాపా రులపై పీడీయాక్టు కేసులు నమోదు చేస్తున్నా నకిలీ పత్తి విక్రయాల దందా ఆగడం లేదు. గుంటూరు ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు వ్యవసాయం నిమిత్తం మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాల్లో ఉంటూ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, నంద్యాలతోపాటు గుజరాత్ నుంచి నకిలీ పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తూ ఇక్కడి రైతులకు విక్రయిస్తున్నారు. జిల్లాలో పత్తి పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. గత ఏడాది సీజన్‌లో లక్షా 90 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. వర్షాకాలం (జూన్, జులై నెలల్లో)లో పత్తి పంట వేయడానికి రైతులు సిద్ధమవుతారు. సాగు చేసే సమయంలో వ్యవసాయ, పోలీసు, టాస్క్‌ఫోర్స్ అధికారులు నిఘా ఉంటుంది. అలాగే ఎప్పటికప్పుడు వాహనాలను, ఎరువులు, విత్తనాలు విక్రయించే షాపులను తనిఖీ చేస్తుంటారు. ఆ సమయంలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మాలంటే అక్రమార్కులకు కష్టంగా ఉంటుంది. దీంతో మూడు నెలల ముందే నకిలీ విత్త విత్తనాల దందాకు అక్రమార్కులు తెర లేపారు. జిల్లాలో నిషేధిత పత్తి విత్తనాలు విక్రయించే వారు వివిధ రాష్ట్రాల నుంచి జిల్లాలోని ఆయా ప్రాంతాలకు తరలిస్తున్నారు. గుజరాత్, మహా రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వాహనాల్లో జిల్లాకు తీసుకువస్తున్నారు. ఈ విత్తనాలను ఆయా గ్రామాల్లోని స్థానిక వ్యాపారులతో కలిసి రైతులకు అంటగడుతున్నారు. కిలో విత్తనాలను రూ.2 వేల నుంచి 2500ల వరకు విక్రయిస్తున్నారు. రైతులు సైతం బీటీ3 విత్తనాలను కొనుగోలు చేయడా నికి ఆసక్తి చూపుతుండడంతో అక్రమ వ్యాపారులకు వరంగా మారుతోంది.

# గుజరాత్‌లో రూ.600 కోట్ల డ్రగ్స్ పట్టివేత....





**న్యూఢిల్లీ :** దేశంలో మరో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్), ఇండియన్ కోస్ట్‌గార్డ్ (ఐసీజీ), నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సంయుక్తంగా పట్టుకున్నాయి. ఏటీఎస్, ఐసీజీ నిర్వహించిన ఆపరేషన్‌లో రూ.600 కోట్ల విలువైన 86 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నాయి. 14 మంది పాకిస్థానీలను అరెస్టు చేశాయి. తమిళనాడులోని కొందరు గుర్తుతెలియని వ్యక్తులకు ఈ సరుకును అప్పగించి, అక్కడి నుంచి శ్రీలంకకు తరలించేందుకు నిందితులు ప్రణాళిక రూపొందించినట్టు ఏటీఎస్ అధికారులు తెలిపారు. తదుపరి విచారణ కోసం కేసును నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ)కి అప్పగించినట్టు డీజీపీ వికాస్ సహారు మీడియాకు తెలిపారు. తమిళనాడుకు చెందిన గుర్తుతెలియని వ్యక్తులకు పాకిస్తాన్ ఫిషింగ్ బోట్ మాదక ద్రవ్యాలను అందజేస్తుందని ఏటీఎస్ నిఘా వర్గాలకు సమాచారం అందింది. దీంతో, ఏటీఎస్, ఐసీజీ, ఎన్‌సీబీ సంయుక్తంగా శుక్రవారం ఫోర్‌బందర్‌కు 180 నాటికల్ మైళ్ల దూరంలో అనుమానిత పడవను అడ్డగించాయి. ఆ పడవలోని వారు హెరాయిన్ ప్యాకెట్లను సముద్రంలోకి విసిరేయడం ప్రారంభించారు.

## బిలియనీర్లకే ప్రయోజనం రాహుల్‌గాంధీ...!



ఒడిశాలో విడివిడిగా పోటీ చేస్తున్నప్పటికీ బీజేపీ, బీజేడీ కలిసే ఉన్నాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్రపాడ లోక్‌సభ నియోజకవర్గంలోని సాలిపూర్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు. మోడీ, నవీన్ పట్నాయక్ చేతులు కలిపి కొంతమంది బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చారని విమర్శించారు. రాష్ట్రాన్ని అదానీకి అప్పగించారని అన్నారు. రాష్ట్రంలో బీజేడీ, బీజేపీ భారీ కుంభకోణాలకు పాల్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులు ప్రజల ఆస్తులేనని, రూ.9 లక్షల కోట్ల ఖనిజ సంపదను దోచుకున్నారని విమర్శించారు. రూ.20 వేల కోట్ల మేర భూములు లాక్కున్నారని, రూ.15 వేల కోట్ల ప్లాంటేషన్ కుంభకోణం జరిగిందని చెప్పారు. పేదలు, రైతుల కోసం పనిచేసే కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బిజెపి ఎంపి, కేంద్ర మాజీ మంత్రి శ్రీనివాస ప్రసాద్ కన్నుమూత..!




**కర్నాటక :** కర్నాటకలోని చామరాజనగర్‌కు చెందిన బిజెపి ఎంపి, కేంద్ర మాజీ మంత్రి శ్రీనివాస్ ప్రసాద్ (76) ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు ప్రకటించారు. శ్రీనివాస్ ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ ప్రసాద్.. చామరాజనగర్ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. మైసూర్ జిల్లా నంజనగూడ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితం నుంచి విరామం తీసుకుంటున్నట్లు గత నెల 18వ తేదీన ప్రకటించారు. 1976లో జనతా పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారు. అనంతరం 1979లో కాంగ్రెస్‌లో చేరారు. బిజెపిలో చేరడానికి ముందు కొంతకాలం జేడీఎస్, జేడీయూ, సమతా పార్టీలోనూ పని చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న 1999–2004 సమయంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పంపిణీ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరి 2013లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో రెవెన్యూ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 2016లో తిరిగి కాషాయ గూటికి చేరారు. 2017లో నంజన్‌గుడ్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓడిపోయారు. 2019లో చామరాజనగర్ నుంచి ఎంపీగా గెలుపొందారు.

## జైల్లో కేజ్రీవాల్‌ను చూసేందుకు భార్యకు అనుమతి నిరాకరణ........!



న్యూఢిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిహాడ్ జైల్లో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. సోమవారం ఆయనను కలిసి మాట్లాడేందుకు సీఎం సతీమణి సునీత అనుమతి కోరారు. అయితే ఇందుకు అధికారులు అంగీకరించలేదని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే ఆప్ నేత ఆతిశీకి అనుమతినిచ్చిన నేపథ్యంలో సునీత అభ్యర్థనను తిరస్కరించామని జైలు అధికారులు చెప్పారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఢిల్లీ మంత్రి ఆతిశీ సోమవారం సీఎంతో మాట్లాడనున్నారు. ఇక, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మంగళవారం తిహాడ్ జైలుకు వెళ్లి కేజ్రీవాల్‌ను కలవనున్నారు. దీంతో మంగళవారం తర్వాతే సునీతను అనుమతించనున్నట్లు జైలు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అయితే, నిబంధనల ప్రకారం వారంలో రెండుసార్లు మాత్రమే ములాఖత్‌కు అనుమతి ఉంది. దీంతో భర్తను చూసేందుకు సునీతకు వచ్చేవారమే అనుమతి లభించనుంది. అయితే, జైల్లో ఉన్న వ్యక్తితో ఒకేసారి ఇద్దరు వ్యక్తులు మాట్లాడే వీలుందని, అయినప్పటికీ తిహాడ్ అధికారులు సునీతను అనుమతించడం లేదని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇటీవల భగవంత్ మాన్.. కేజ్రీవాల్‌ను కలిసినప్పుడు పంజాబ్ సీఎం వెంట ఆప్ జనరల్ సెక్రటరీ సందీప్ పాథక్ ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ఉద్దేశపూర్వకంగానే సునీతను జైలు అధికారులు అనుమతించడం లేదని దుయ్యబట్టారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 1 నుంచి ఆయన తిహాడ్ జైల్లో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ పరిణామాలు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. ఈ క్రమంలోనే భర్త అరెస్టు నేపథ్యంలో సునీత ప్రచారంలోకి దిగారు. ఢిల్లీలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు.

## హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో పాలస్తీనా జెండా కలకలం........!



**వాషింగ్టన్ :** గాజాపై దాడులకు వ్యతిరేకంగా కొద్దిరోజులుగా అమెరికా వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. అవి మరింత తీవ్రరూపం దాల్చుతున్నట్లు కనిపిస్తున్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన వీడియోలో ప్రముఖ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో పాలస్తీనా జెండా కలకలం సృష్టించింది. పాలస్తీనియన్లపై దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్‌తో ఆర్థిక సంబంధాలను అమెరికా తెంచుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే హార్వర్డ్‌లోని ప్రఖ్యాత జాన్ హార్వర్డ్ విగ్రహంపై పాలస్తీనా జెండాను ఎగరవేశారు. వాస్తవంగా దానిపై అమెరికా జెండా ఉంటుంది. లేకపోతే ఎవరైనా విదేశీ ప్రతినిధుల వచ్చినప్పుడు వారి దేశ జెండాలను ఉంచుతారు. కానీ నిరసనకారులు అమెరికా జెండాను పక్కనపెట్టి.. పాలస్తీనాకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆ దేశ జెండాను ఎగరవేశారు. హార్వర్డ్ ప్రతినిధి జొనాథన్ ఎల్ స్వెయిన్ ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. ఇది విశ్వవిద్యాలయ నిబంధనలకు విరుద్ధమని వెల్లడించారు.

## టిబెట్‌పై చైనా అణచివేతను ప్రపంచానికి చాటుతా...



ధర్మశాల: టిబెట్ గుర్తింపును దెబ్బతీసేందుకు చైనా ప్రయత్నిస్తోందని, టిబెట్ వాసులు నానాటికీ పెరుగుతున్న భయం, అణచివేతల నడుమ బతుకుతున్నట్లు నామ్‌కీ (24) తెలిపారు. 2015 అక్టోబరు 21న ఈ యువతి తన సోదరి టెన్జిన్ డోల్మాతో కలిసి టిబెట్‌లో ఓ ప్రదర్శన నిర్వహించగా, చైనా పోలీసులు ఇద్దరినీ నిర్బంధంలోకి తీసుకొని మూడేళ్లపాటు జైలులో ఉంచారు. టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడైన దలైలామా చిత్రాలను బహిరంగంగా ప్రదర్శించి, టిబెట్‌కు స్వేచ్ఛను కోరుకోవడమే నామ్‌కీ సోదరీమణులు చేసిన నేరం. చైనా జైలు నుంచి విడుదలయ్యాక గతేడాది జూన్‌లో నామ్‌కీ భారత్‌కు చేరుకున్నారు. పది రోజుల కాలినడకతో నేపాల్‌కు వచ్చిన ఈమె అక్కడి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలకు వచ్చారు. టిబెట్‌పై చైనా అణచివేతను ప్రపంచానికి చాటుతానంటున్న నామ్‌కీ ధర్మశాలలో ప్రవాస టిబెటన్ ప్రభుత్వం నడుపుతున్న 'షేరబ్ గాట్సెల్ లింగ్' విద్యాసంస్థలో చదువుకొంటున్నారు. మీడియా ప్రతినిధులతో నామ్‌కీ మాట్లాడుతూ..''టిబెట్ గురించి చైనా ప్రభుత్వం ప్రపంచానికి చూపుతున్నది వాస్తవ పరిస్థితికి పూర్తిగా విరుద్ధం. మతస్వేచ్ఛను నిరాకరిస్తున్న చైనా టిబెట్ సాంస్కృతిక వారసత్వాన్ని దెబ్బతీయాలని చూస్తోంది. ఈ విషయాలు ప్రపంచానికి తెలిసేలా టిబెట్ గొంతుకనవుతా'' అన్నారు.

## ముస్లిం దేశాల దారెటు?

ఉక్రెయిన్, రష్యా యుద్ధం కొనసాగుతుండగానే, పాలస్తీనాపై హమాస్ ఉగ్రవాదుల దాడి, అందుకు ప్రతీకారంగా ఇజ్రాయిల్ సైన్యం పాలస్తీనా సామాన్య ప్రజలపై విరుచుకుపడడంతో మధ్య ఆసియా ప్రాంతం శాంతిభద్రతల సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి, ఇజ్రాయెల్ ప్రతి దాడి చేయడంతో మధ్య ప్రాచ్యంలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. సిరియా రాజధాని డెమోస్కస్లో ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడి చేసి, ఇరాన్‌కు చెందిన మిలిటరీ అధికారులను హతమార్చడంతో, 230 క్షిపణిలను ఇజ్రాయిల్‌పై ప్రయోగించి ప్రతీకారాన్ని తీర్చుకున్నది. అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఇజ్రాయిల్ రక్షణ వ్యవస్థలకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల అందించిన రక్షణ వ్యవస్థలు తోడ్పడడంతో ఇరాన్ ఉపయోగించిన క్షిపణులను మధ్యలోనే ఇజ్రాయిల్ పేల్చేసింది. తమ దేశంపై ఇరాన్ దాడి చేసినందుకు ప్రతీకారం తప్పదని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించడం ప్రపంచాన్ని ఆందోళన కలిగించే విషయమే. అయితే, అమెరికా సహాయ సహకారాలు లేకుండా ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేయదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేసే దాడిలో అమెరికా పాల్గొంటే తాను ఇరాన్ వైపు ఉంటానని రష్యా ప్రకటించడం మరింత ఆందోళన కలిగించే విషయం. ఇజ్రాయిల్ అమెరికా కలిసి ప్రతి దాడి చేస్తాయనే ఉద్దేశంతోనే ఇరాన్ ముందుగానే అమెరికాతో ఈ విషయం ప్రస్తావించి, అమెరికా తటస్థంగా ఉండేటట్లు దౌత్య నీతిని ప్రదర్శించింది. ఈ విషయంలో రష్యాతో ఇరాన్ చర్చలు జరిపి, తమకు సహాయంగా ఉండాలని ముందుస్తు హామీని పొందింది. ఒకవేళ మధ్యప్రాచ్యంలో తన ఆర్థిక, రాజకీయ, రక్షణ ప్రయోజనాలకు భంగం వాటిల్లే పరిస్థితులు ఉద్భవిస్తే, అమెరికా మాటతప్పి, ఇజ్రాయిల్‌కు సహాయ సహకారాలు అందిస్తుంది. కానీ ఉక్రెయిన్‌తో తీవ్రంగా పోరు సలుపుతున్న రష్యా ఇరాన్‌కు సహాయంగా యుద్ధంలో దిగే పరిస్థితి కనిపించడం లేదు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న సంఘర్షణలో గల్ఫ్ దేశాలు, ఇతర ముస్లిం దేశాలు ఇరాన్‌కు సహాయంగా నిలబడే ప్రసక్తే లేదు. హైతీ, హిజ్బుల్ మొజాహిద్దీన్ తీవ్రవాద గ్రూపులను ప్రోత్సహించి, ఐరోపా ఖండం నుండి వచ్చే షిప్పులను అటకాయించి, అంతర్జాతీయ వ్యాపారాన్ని అడ్డుకొని, ఇస్లామిక్ దేశాల్లో తన పలుకుబడిని పెంచుకోవాలని ఇరాన్ తలపోస్తున్నదని, ఇరానేతర ముస్లిం దేశాలు భావించడం ఇజ్రాయిల్‌కు ఒకింత లాభం చేకూర్చే విషయమే. పైగా ఇస్లాం ప్రపంచంలో షియా– సున్ని తెగల మధ్య పోరు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది. ఇరాన్ షియా ముస్లిం ఆరాధన పద్ధతిలో ఉండే దేశం. టర్కీ, జోర్డాన్, ఈజిప్ట్ సౌదీ వంటి దేశాలు సున్ని ఆరాధనా పద్ధతులను అనుసరిస్తాయనేది గమనార్హం. ప్రపంచంలోని ఇస్లామిక్ దేశాలన్నిటిని ఒక గ్రూప్ కింద తేవడానికి ఇస్లాం దేశాల సమాఖ్య ఉన్నప్పటికీ దాని ప్రభావం నామ మాత్రమే. పైగా ఇస్లామిక్ దేశాల్లో మతం ఒకటే అయినప్పటికీ, జాతులు అనేకం. ఈ వైవిధ్యంతోనే ఇరాన్, ఇరాక్ పది సంవత్సరాలు ఒకదానిపై ఒకటి దాడులు చేసుకుని, తీవ్రంగా నష్టపోయాయి. మధ్య ఆసియాలో నిరంతరం ఘర్షణలు జరగాలని అమెరికా తదితర పాశ్చాత్య దేశాలు కోరుకుంటాయి. వారి ఆయుధాలకు గిరాకీ ఉండాలంటే అక్కడ ఘర్షణలు నిరంతరం కొనసాగుతూనే ఉండాలి. ఇదే సందర్భంలో ప్రపంచంలో బలీయమైన శక్తిగా ఎదగాలని కోరుకుంటున్న భారత్ ఆ ఘర్షణలను నివారించి, అక్కడ శాంతియుత పరిస్థితులను పునరుద్ధరించవలసిన గురుతర బాధ్యత ఉంది. ఇజ్రాయిల్ ఇరాన్ సంఘర్షణలలో మన దేశం తటస్థంగా ఉండడం చాలా అవసరం. చైనా సిల్క్ రోడ్డుకు ప్రతిగా గల్ఫ్ దేశాలను, ఐరోపా తో కలిపి ఇంటర్నేషనల్ నార్త్ సౌత్ ట్రాన్స్పోర్ట్ కార్డియార్ ను భారత్ ఏర్పాటు చేయడానికి ఇరాన్ సహకారం చాలా అవసరం. పైగా ఇరాన్‌తో మనకు చారిత్రికంగా, సాంస్కృతికంగా, భాషాపరంగా ఎంతో మైత్రీ భావన ఉంది. పర్షియాగా పిలువబడిన ఇరాన్‌లో పర్షియన్ సంస్కృతికి, ఇస్లాం సంస్కృతికి ఘర్షణ ఏర్పడిన సందర్భంలో భారతదేశం పారశీకులను ఆదరించింది. చాలామంది ఇరానీలు ఇస్లాం మతాన్ని స్వీకరించినప్పటికీ భారతదేశం పట్ల వారికి గురుత్వ భావన ఉండనే ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న మోడీ ప్రభుత్వం ఇరాన్ విషయంలో జాగ్రత్తగా అడుగులు వేస్తుంది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి, ఇజ్రాయెల్ ప్రతి దాడి చేయడంతో మధ్య ప్రాచ్యంలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. సిరియా రాజధాని డెమోస్కస్లో ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడి చేసి, ఇరాన్‌కు చెందిన మిలిటరీ అధికారులను హతమార్చడంతో, 230 క్షిపణిలను ఇజ్రాయిల్‌పై ప్రయోగించి ప్రతీకారాన్ని తీర్చుకున్నది. అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఇజ్రాయిల్ రక్షణ వ్యవస్థలకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల అందించిన రక్షణ వ్యవస్థలు తోడ్పడడంతో ఇరాన్ ఉపయోగించిన క్షిపణులను మధ్యలోనే ఇజ్రాయిల్ పేల్చేసింది. తమ దేశంపై ఇరాన్ దాడి చేసినందుకు ప్రతీకారం తప్పదని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించడం ప్రపంచాన్ని ఆందోళన కలిగించే విషయమే. అయితే, అమెరికా సహాయ సహకారాలు లేకుండా ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేయదు. పైగా ఇస్లాం ప్రపంచంలో షియా– సున్ని తెగల మధ్య పోరు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది. ఇరాన్ షియా ముస్లిం ఆరాధన పద్ధతిలో ఉండే దేశం. టర్కీ, జోర్డాన్, ఈజిప్ట్ సౌదీ వంటి దేశాలు సున్ని ఆరాధనా పద్ధతులను అనుసరిస్తాయనేది గమనార్హం.

గరుడ వార్త




# దిండు లేకుండా నిద్రపోండి.......!



రాత్రిపూట 7 నుండి 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలని మనందరికీ తెలుసు. ఇది మన శరీర పనితీరు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. నిద్రలేమి ఉంటే, బద్ధకం, అనేక సమస్యలను ఎదుర్కొంటారు. కానీ ఇలాంటి సమస్య దీర్ఘకాలంలో పెను ముప్పుగా మారుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కొన్ని చిన్న అలవాట్లు మన జీవితంలో పెను మార్పును తెస్తాయి. అలాంటి అలవాటు ఒకటి ఏంటంటే.. రాత్రిపూట దిండు లేకుండా నిద్రపోవడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు నిపుణులు. మీరు దిండును పూర్తిగా వదులుకోలేకపోతే, మీ దిండు సన్నగా ఉండేలా చూసుకోండి. ఇది మీకు అనేక విధాలుగా మేలు చేస్తుంది. తప్పనిసరిగా దిండు వేసుకుని పడుకునే వారిలో కొన్ని రకాల చర్మ సమస్యలు కూడా వస్తాయి. అందులో ముఖ్యంగా ముఖంపై మొటిమలు వస్తాయంటున్నారు నిపుణులు. దిండు లేకుండా నిద్రపోవడం వల్ల మొటిమలు రాకుండా నిరోధించవచ్చునని చెబుతున్నారు. దిండుపై పడుకున్నప్పుడు.. మీ ముఖం దిండుకు అంటుకుని ఉంటుంది. ఇది మీ ముఖంపై బ్యాక్టీరియా, మురికిని వ్యాపింపజేస్తుంది. ఇలాంటప్పుడు ముఖంపై మొటిమలు వచ్చే అవకాశం ఉంది. మొటిమలే కాకుండా ముఖంపై ముడతలు కూడా కలిగిస్తుంది. చర్మాన్ని సంరక్షించుకోవాలనుకునే వారు దిండు లేకుండా నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దిండు లేకుండా నిద్రపోవడం వల్ల మీ ఒత్తిడి స్థాయి తగ్గుతుంది. దిండు లేకుండా నిద్రపోవడం వల్ల మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. దిండు లేకుండా నిద్రపోవడం వల్ల నిద్రలేమి వంటి నిద్ర సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉంటుంది. మీకు కూడా దిండు వేసుకుని పడుకునే అలవాటు ఉంటే, మీ తల చాలా ఎత్తుగా కాకుండా.. చాలా చిన్న పాటి దిండును వాడుకునేలా అలవాటు చేసుకోండి. చాలా ఎత్తుగా ఉన్న దిండును వాడటం వల్ల మెడ, వెన్నెముకలో నొప్పిని భరించాల్సి వస్తుంది. మీరు దిండు లేకుండా నిద్రపోతున్నప్పుడు మీ వెన్నెముక నిటారుగా ఉంటుంది. తల కింద దింటు ఉంటే వెన్నెముక మీద ప్రభావం పడుతుంది. మీరు కూడా ఇలాంటి సమస్యను ఎదుర్కొంటూనే ఉండి ఉంటారు. ఒకసారి గమనించుకోండి.

## సమ్మర్‌లో చికెన్ అధికంగా తింటున్నారా.....?



నేటి రోజుల్లో మాంసాహార ప్రియుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. నాన్ వెజ్ వండుతున్నట్లు వాసన వచ్చింది అంటే చాలు ఎందుకో తెలియకుండానే నోరూరిపోతూ ఉంటుంది అని చెప్పాలి.హాయిగా నాన్ వెజ్ లాగించేయాలి అని అందరూ అనుకుంటూ ఉంటారు. అయితే నాన్ వెజ్ లో ఎన్నో రకాలు ఉన్నాయి. ఫిష్, మటన్, చికెన్ అంటూ ఉండగా.. ఇక ప్రతి ఒక్కరికి అందుబాటు ధరలో ఉండేది మాత్రం చికెన్ అని చెప్పాలి. ఈ క్రమంలోనే మాంసాహారం తినాలి అనిపించింది అంటే చాలు వెంటనే ఇక తెచ్చుకుని హాయిగా లాగించేస్తూ ఉంటారు. ఇక కొంతమందికి అయితే ముక్క లేనిదే ముద్ద దిగదు అన్న విధంగా ఉంటుంది పరిస్థితి.దీంతో వారంలో కనీసం 5 లేదా 6 రోజులు చికెన్ తెచ్చుకొని తినడం లాంటివి చేస్తూ ఉంటారు. అయితే కొంతమందికి చికెన్ అనేది ఎప్పుడు ఫేవరెట్ ఫుడ్ గానే కొనసాగుతూ ఉంటుంది. కానీ ఎండాకాలంలో అతిగా చికెన్ తింటే మాత్రం అనర్థాలు తప్పవు అంటూ హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ప్రస్తుతం ఎండలు దంచి కొడుతున్న నేపథ్యంలో.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఎక్కడికైనా బయటికి వెళ్లిన ఉపశమనం కోసం ఏదో ఒకటి తాగుతూ డిహైడ్రేషన్ కి గురవకుండా జాగ్రత్త పడాల్సిన పరిస్థితి. అయితే ఇక ఎండాకాలంలో అతిగా చికెన్ తినడం కూడా మంచిది కాదు అంటున్నారు నిపుణులు. సమ్మర్ లో చికెన్ అతిగా తినకూడదని ఒక అలా తినడం వల్ల పలు రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి అంటూ చెబుతున్నారు. రోజు చికెన్ తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందట.

## ఫేషియల్ చేయించుకుంటే.. మహిళలకు హెచ్ఐవి?




సాతరణంగా ఆడవాళ్ళకి మేకప్ అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దేవుడు ఇచ్చిన అందానికి మరింత మెరుగులు దిద్దుకునేందుకు మేకప్ ని ఉపయోగిస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే.ఈక్రమంలోనే ఇంటి నుంచి కాలు బయటపెడుతున్నారు అంటే చాలు ఏకంగా మేకప్ వేసుకోకుండా అస్సలు బయట అడుగు పెట్టరు ఆడవాళ్లు. అందుకే మేకప్ కి ఆడవాళ్ళకి మధ్య విడదీయరాని అనుబంధం ఉంది అని అప్పుడప్పుడు సోషల్ మీడియాలో జోక్స్ కూడా పేలుతూ ఉంటాయి అని చెప్పాలి. అయితే ఇక ఇటీవల కాలంలో ఎక్కడ చూసినా బ్యూటీ పార్లర్ల సంఖ్య పెరిగిపోయిన నేపథ్యంలో.. ఇక అక్కడికి వెళ్లి తమకు కావాల్సిన వన్ని చేయించుకుని అందం కోసం వేల రూపాయలు ఖర్చు పెడుతున్న వారు చాలామంది ఉన్నారు అని చెప్పాలి. అయితే కొంతమంది ఏకంగా తమ అందాన్ని మరింత పెంచుకునేందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సర్జరీలు కూడా చేయించుకుంటున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే కొన్ని కొన్ని సార్లు ఇలా అందంగా మారెందుకు చేయించుకుంటున్న చికిత్సలు వికటించి చివరికి ఉన్న అందం పోగొట్టుకున్న ఘటనలు కూడా అందరిని అవాక్కయ్యేలా చేస్తూ ఉంటాయి. ఇక్కడ మనం మాట్లాడుకోబోయేది ఇలాంటి తరహా ఘటన గురించే. ఎప్పటిలాగానే బ్యూటీ పార్లర్ కు వెళ్లి ఏకంగా ఫేషియల్ చేయించుకున్నారు ముగ్గురు మహిళలు. కానీ చివరికి హెచ్ఐవి బారిన పడ్డారు. ఈ ఘటన న్యూ మెక్సికోలో వెలుగులోకి వచ్చింది.

## ఎండు ద్రాక్షను ప్రయోజనాలు....!




ప్రతిరోజూ మీ ఆహారంలో తప్పనిసరిగా డ్రై ఫ్రూట్స్ చేర్చుకోవాలి. ఇది మీ శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. డ్రైఫ్రూట్స్‌లో ఒకటి ఎండుద్రాక్ష.. ఇది మంచి హెల్తీ ప్రోటీన్ నిది. ఇది అనేక విటమిన్లు, డైటరీ ఫైబర్, పొటాషియం వంటి అవసరమైన పోషకాలతో నిండి ఉంటుంది. ఎండుద్రాక్షలో ఉండే పోషకాలు శరీరానికి వ్యాధులతో పోరాడే శక్తిని అందించి వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. అయితే ఎండుద్రాక్షలను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం పరగడుపున తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు.. 10 ఎండుద్రాక్షలను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం పరగడుపున తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు మరింత రెట్టింపు అవుతాయి. అది తెలిస్తే వెంటనే మొదలుపెట్టేస్తారు.. ఎండు ద్రాక్ష నీరు తాగితే అద్భుతమైన లాభాలు కలుగుతాయంటున్నారు డైటీషియన్లు.. ఎండుద్రాక్ష నీరు తాగడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఎండుద్రాక్ష నీటిలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. మీ పొట్టను ఆరోగ్యంగా ఉంచడం ద్వారా సరైన జీర్ణక్రియను నిర్వహించడంలో ఇది మీకు సహాయపడుతుంది. ఫైబర్‌తో పాటుగా న్యూట్రీషియన్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ ను కంట్రోల్లో ఉంచి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది మీ శరీరంలో రక్తం కొరతను నివారిస్తుంది. ఎండుద్రాక్షలో ఐరన్, బి-కాంప్లెక్స్ విటమిన్లు, రాగి పుష్కలంగా ఉంటాయి. రక్త కణాలను పెంచడంలో ఐరన్ మీకు అతి ముఖ్యమైనది. చాలా మందికి కొంచెం తిన్న వెంటనే ఎసిడిటీ వస్తుంది. అలాంటి వారికి ఎండుద్రాక్ష నీటిని తాగటం వల్ల ఉపయోగకరంగా ఉంటుంది. యాంటాసిడ్, పొటాషియం, మెగ్నీషియం వంటివి ఈ నీటిలో ఉన్నాయి.

## థైరాయిడ్ సమస్య ఎందుకు వస్తుంది...?




థైరాయిడ్ అనేది ప్రస్తుత రోజుల్లో ఒక సాధారణ సమస్యగా మారింది. ఈ సమస్యపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి. థైరాయిడ్ పూర్తిగా నయం అవుతుందా..? దానిని ఎలా నివారించాలి వంటి తరచూగా ప్రజల్లో ఎదురయ్యే సందేహాలు.అయితే, థైరాయిడ్ గ్రంధి సరిగ్గా పని చేయనప్పుడు, అది ఉత్పత్తి చేసే థైరాయిడ్ హార్మోన్ చాలా ఎక్కువ లేదా చాలా తక్కువగా ఉంటుంది.. అటువంటి పరిస్థితిలో, థైరాయిడ్ సమస్య ఏర్పడుతుంది. థైరాయిడ్‌తో బాధపడే వ్యక్తి వేగంగా బరువు కోల్పోతారు. థైరాయిడ్‌తో బాధపడేవారు ఆహారం, తీసుకునే పానీయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. లైఫ్‌స్టైల్‌తో థైరాయిడ్ పూర్తిగా నయం అవుతుందా..? లేదంటే, దానిని ఎలా నివారించాలి అనే ప్రశ్నలకు నమాధానం ఇక్కడ తెలుసుకుందాం.. థైరాయిడ్‌ను పూర్తిగా నయం చేయలేము. కానీ, మందులు, జీవనశైలి మార్పుల సహాయంతో దీనిని నియంత్రించవచ్చు. థైరాయిడ్ బాధితులు ఒత్తిడికి దూరంగా ఉండాలి. మానసిక, శారీరక ఒత్తిడి మీ శరీరంలో మంటను పెంచుతుంది. ఒత్తిడిని తొలగించుకోవడానికి ధ్యానం అలవాటు చేసుకోండి. మంచి పోషకాహారం తీసుకోవటం తప్పనిసరి. మీ ఆహారంలో తగినంత కాల్షియం, ప్రోటీన్, అయోడిన్, మెగ్నీషియం ఉండటం వల్ల మీ థైరాయిడ్ పనితీరు మెరుగ్గా ఉంటుంది. ఇది కాకుండా, థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు విటమిన్ ఎ, బి మరియు సి అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోండి. రోజూ వ్యాయామం చేయడం ద్వారా థైరాయిడ్‌ను నియంత్రించవచ్చు. రోజువారీ తేలికపాటి వ్యాయామ దినచర్య ఒత్తిడిని తగ్గిస్తుంది. శరీరం జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మీ థైరాయిడ్ రుగ్మతలను మెరుగుపరుస్తుంది. మీ బరువును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది.

## ఈ చెట్టు ఆరోగ్య ప్రయోజనాలు.....



గోల్డెన్ షవర్ (రేల చెట్టు)... బంగారు వర్ణంలో ఉండే ఈ చెట్టు పూలు చూసేందుకు కనువిందుగా ఉంటుంది. ఔషధ ప్రయోజనాలు పుష్కలంగా కలిగి ఉంటుందని ఆయుర్వేదం స్పష్టం చేస్తుంది. దీని ఆకుల నుండి మూలాల వరకు అనేక వ్యాధులకు ఆయుర్వేదంలో ఔషధంగా గోల్డెన్ షవర్‌ను ఉపయోగిస్తారు. ఈ చెట్టు వేరు, పువ్వు, ఆకు, బెరడు, అన్నీ ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఇది అనేక రకాలైన చర్మ వ్యాధులకు చికిత్సలో ఉపయోగిస్తారు., శరీర శక్తిని పెంచడానికి ఇది మంచిది. సోరియాసిస్‌ను నయం చేస్తుంది. సెల్ ఉపరితలాలపై పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడంలో కూడా ఇది అద్భుతంగా ఉపయోగపడుతుంది. రేల చెట్టుతో అల్సర్లు, కణితులు, గౌట్, రుమాటిజం, గుండె జబ్బులు, కామెర్లు వంటి వ్యాధులకు కూడా ఔషధంగా ఉపయోగిస్తారు. రేల కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, విషపూరిత జంతువుల కాటు వల్ల కలిగే ద్రవం, నొప్పిని తగ్గించడానికి ఉపయోగిస్తారు.

## దాల్చిన చెక్కతో ఈ సమస్యలకు చెక్..!



ప్రస్తుత యుగంలో అనేక వ్యాధులకు మూలం తినే ఆహార పదార్థాలు. ఇన్‌స్టెంట్ ఫుడ్‌తో శరీర బరువు పెరిగిపోతుంది. ఇవే అనేక సమస్యలకు కారణం అవుతుంది. దీనిని ఊబకాయం లేదా ఒబెసిటీ అంటారు. ఈ వ్యాధి గ్రస్తులు దాల్చిన చెక్క నీటిని తాగడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో శరీరంలోని కొవ్వును కరిగించే మూలకాలు ఉంటాయి. దాల్చిన చెక్క పొడి బయట మార్కెట్లలో దొరుకుతుంది. కల్తీ లేకుండా చూసి తీసుకోవాలి. లేదా ఇంట్లో మిక్సర్ చేసుకోవచ్చు. ప్రతి రోజూ ఒక టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పౌడర్ ను గ్లాసు నీటిలో మరిగించి కషాయంలా సేవిస్తే జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. దాల్చిన చెక్క ఆకలిని నియంత్రించడమే కాకుండా.. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేసే హార్మోన్ ఇన్సులిన్‌గా పనిచేస్తుంది. దాల్చినచెక్కను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.దీంట్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీంలోని మలినాలను బయటకు పంపుతాయి. దాల్చిన నీరు తాగడం వల్ల శరీరం మెటబాలిజం పెరుగుతుంది. దీంతో వెయిట్ లాస్ అయ్యేందుకు చక్కగా పని చేస్తుంది. దాల్చిన చెక్కలో అనేక యాంటీ ఇన్‌ఫ్లమేటరీలు ఉంటాయి.




## షాకింగ్ డెసిషన్..

# 'ఎగ్ ఫ్రీజింగ్'

## చేయించుకున్న టాలీవుడ్ స్టార్ హీరోయిన్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ మెహ్రీన్ పిర్జాదా షాకింగ్ డెసిషన్ తీసుకుంది. తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఈ సందర్భంగా ఒక వీడియోను విడుదల చేసింది. ఫ్యామిలీ స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ఇటీవల ఎగ్ ఫ్రీజింగ్ గురించి హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత జనరేషన్‌లో మంచి రిలేషన్ దొరకడం కష్టమవుతుందని అందుకే తాను 'ఎగ్ ఫ్రీజింగ్' గురించి అలోచిస్తున్నట్లు మృణాల్ చెప్పుకొచ్చింది. అయితే ఈ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజులకే మెహ్రీన్ పిర్జాదా ఏకంగా ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.

గత రెండు సంవత్సరాల నుంచి ప్రయత్నిస్తున్నా.. చివరకు ఇప్పుడు ఎగ్ ఫ్రీజింగ్ పూర్తి అయ్యింది. చాలా హ్యాపీగా అనిపిస్తుంది. ఈ విషయాన్ని మొదట అందరికి చెప్పాలా లేదా అని చాలా ఆలోచించాను. కానీ నాలాంటి మహిళలు చాలామంది ఈ ప్రపంచంలో ఉన్నారు. మ్యారేజ్, ప్రెగ్నన్సీ విషయంలో వాళ్ల డెసిషన్ తీసుకోలేకపోతున్నారు. కానీ నా లైఫ్ అలా అవ్వాలని అనుకోలేదు. భవిష్యత్తు కోసం ఇది చాలా ముఖ్యమని భావించాను. అందుకే ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకున్నా. ఈ ప్రయణంలో నాకు అండగా నిలిచిన నా గైనకాలజిస్ట్ డాక్టర్ రిమ్మీ, మా అమ్మకు థ్యాంక్స్' అని చెప్పుకొచ్చింది.

**'ఎగ్ ఫ్రీజింగ్' అంటే.?**

కడుపులో ఉన్న అండాలను బయటికి తీసి, అతి తక్కువ ఉష్ణోగ్రతల వద్ద నిలువ ఉంచడాన్ని 'ఎగ్ ఫ్రీజింగ్' అంటారు. దీనినే 'క్రయో ఫ్రీజింగ్' అని కూడా వ్యవహరిస్తారు. తల్లి కడుపులో ఉండగానే ఆడపిల్లలకు అండాలు తయారవుతాయి. అంటే పుట్టుకతోనే ఆడపిల్ల కడుపులో అండాలు ఉంటాయి. ఆ సంఖ్య కూడా పుట్టుకతో ఉన్నదే తప్పించి, ఆ తర్వాత అధికం కావడం అంటూ ఉండదు. అయితే, పాపాయి జన్మించినప్పుడు సుమారు 20 లక్షల అండాలు ఉంటే, రజస్వల సమయానికి సుమారు అరవై వేలకు పడిపోతుంది. చాలా అండాలు వాటికవే చనిపోతాయి. మిగిలిన అండాల్లోంచి కూడా.. బయటికి విడుదల అయ్యేందుకు ప్రతినెలా సుమారు 300 అండాలు పోటీ పడతాయి. అందులో అన్నిటికంటే బలమైన అండమే అంతిమంగా విడుదల అవుతుంది. మిగతావన్నీ వృథా అయినట్టే. అలా ఏండ్లు గడుస్తున్న కొద్దీ, అంటే ఆడవాళ్లకు ముప్పై అయిదేండ్లు దాటుతున్న కొద్దీ అండాల్లో నాణ్యత తగ్గిపోతూ వస్తుంది. మగవాళ్లలో మాత్రం.. ఇందుకు విరుద్ధంగా ఎప్పటికప్పుడు వీర్యం తయారవుతూ ఉంటుంది. అంటే, వయసు ఎక్కువ ఉన్న అండాన్ని చురుకైన శుక్రకణం కలవడం వల్ల జన్యుపరమైన సమస్యలు వచ్చే ఆస్కారం ఉంది. ఈ ఇబ్బందిని తప్పించుకునేందుకు కొందరు చిన్న వయసులోనే అండాలను దాచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఒక ప్రత్యేక ఇంజెక్షన్ ఇచ్చి.. ఒకేసారి ఎక్కువ అండాలు మెచ్యూర్ అయ్యేలా చేస్తారు. అలా మెచ్యూర్ అయిన అండాలను సేకరించి అత్యల్ప ఉష్ణోగ్రతల వద్ద భద్రపరుస్తారు. వీటిని ఐవీఎఫ్‌లాంటి పద్ధతుల్లో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఫలదీకరణం చెందించి బిడ్డను పొందవచ్చని ఆలోచన.

## సన్‌రైజర్స్ నా ఫేవరేట్ టీం అన్న టాలీవుడ్ హీరోయిన్..

## ట్రోల్ చేస్తున్న ఆర్సీబీ ఫ్యాన్స్

ఐపీఎల్ ఫేవరేట్ టీం విషయంలో ఈ మధ్య టాలీవుడ్ యువ కథానాయికలు ట్రోల్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కలర్ ఫొటో సినిమా హీరోయిన్ చాందిని చౌదరి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సంచలన వ్యాఖ్యలు చేసింది. ఓ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలో పాల్గొన్న చాందినిని మీ ఫేవరేట్ ఐపీఎల్ టీం ఎంటీ అని రిపోర్టర్ అడుగుతాడు. దీనికి చాందిని చౌదరి సమాధానమిస్తూ.. నాకు ప్రస్తుతం ఏ ఐపీఎల్ టీం ఫేవరేట్ కాదు. నాది ఆంధ్ర మా స్టేట్‌కి ఐపీఎల్ టీం లేదు అంటూ తెలిపింది. దీనికి రిపోర్టర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తెలుగు టీమ్ అని అనగా.. మా స్టేట్‌ది కాదు కదా అంటుంది. దీంతో ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు తెగ ట్రోల్ చేశారు. అయితే ఈ వివాదం ముగియకముందే మరో టాలీవుడ్ హీరోయిన్ సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురైంది. యువ కథానాయిక రాశి సింగ్ తన ఫేవరేట్ ఐపీఎల్ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రకటించిన కొద్దిసేపటికే ఆర్సీబీ ఫ్యాన్స్ ఆమెను సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. బెంగళూరులో పుట్టి సన్‌రైజర్స్ టీమ్‌కి సపోర్ట్ చేస్తావ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే తాజాగా ఈ ట్రోలింగ్‌పై వీడియో ద్వారా రాశి సింగ్ స్పందించింది. అందరికి నమస్కారం. నేను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును సపోర్ట్ చేస్తున్నా. ఈ విషయం చెప్పగానే నా మీదా నెగిటివ్ స్ప్రెడ్ చేయడం మెదలుపెట్టారు. నేను ఒకటే చెప్పాలి అనుకుంటున్నా. నేను ఉండేది హైదరాబాద్, జాబ్ చేసేది హైదరాబాద్. నాకు హైదరాబాద్ అంటే చాలా ఇష్టం. అయిన ఈ రోజుల్లో నమ్మకమైన అమ్మాయి దొరకడమే కష్టం. నేను చాలా లోయల్ అమ్మాయిని. మీరు ట్రోల్ చేస్తున్నారని ఇంకో టీమ్‌ని నేను సపోర్ట్ చేయలేను అంటూ చెప్పుకొచ్చింది.



## కల్కి 2898 ఏడీలో కమల్‌హాసన్ నెగెటివ్ రోల్..

# క్రేజీ వార్తలో నిజమెంత..!

టాలీవుడ్ ప్రేక్షకులతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభాస్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం కల్కి 2898 ఏడీ. మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కుతోంది. వైజయంతీ మూవీస్ ఈ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేస్తున్నట్టు ప్రకటించిందని తెలిసిందే. ఈ చిత్రంలో కమల్ హాసన్ నెగెటివ్ రోల్‌లో కనిపించబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పురాతన కాలం నాటి కంసుడు పాత్రలో మెస్మరైజ్ చేయనున్నాడని ఇన్‌సైడ్ టాక్. అయితే నాగ్ అశ్విన్ కంసుడి పాత్రను ఆధునిక కాలానికి అన్వయించేలా మార్పులు చేసినట్టు తెలుస్తోంది. తాజా అప్‌డేట్‌పై అధికారిక ప్రకటన రానప్పటికీ.. ఈ వార్త మాత్రం సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు సినీ జనాలు. కల్కి 2898 ఏడీ టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. హాలీవుడ్ సినిమాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా ఉండబోతున్నట్టు చెప్పకనే చెబుతున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూనిఫార్మ్‌డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.



# కాంక్రీట్ జంగల్‌గా దేశం.. పర్యావరణానికి విఘాతం



**హైదరాబాద్ :** 'భూమి కరుగుతున్నది.. ఊరు పెరుగుతున్నది..' ప్రస్తుతం దేశంలో జరుగుతున్నది ఇదే. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరాలు పెరగడం, మౌలిక వసతుల కల్పన, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ.. ఇలా కారణం ఏదయినా గత రెండు దశాబ్దాల్లో దేశవ్యాప్తంగా 'బిల్ట్ అప్ ఏరియా' (నిర్మాణాలు) భారీగా పెరిగింది. 2005-06 నుంచి 2022-23 వరకు జరిగిన నిర్మాణాలపై నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్‌ఆర్‌ఎస్సీ), ఇస్రో సంస్థలు సంయుక్తంగా అధ్యయనం చేసి తాజాగా ఓ నివేదికను విడుదల చేశాయి. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన తదితర చర్యల ఫలితంగా గత 17 సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 2.5 మిలియన్ హెక్టార్లకుపైగా (61.77 లక్షల ఎకరాల) విస్తీర్ణంలో నిర్మాణాలు జరిగినట్టు ఆ నివేదిక వెల్లడించింది. భవనాలు (రూఫ్డ్ స్ట్రక్చర్లు), రోడ్లు, పార్కింగ్ (పేవ్డ్ సర్ఫేసెస్), కమర్షియల్, ఇండస్ట్రియల్ సైట్లు (పోర్టులు, ల్యాండ్ ఫిల్స్, క్వారీలు, రన్‌వేలు) లాంటి వాటిని బిల్ట్ అప్ ఏరియాగా.. పార్కులు, గార్డెన్లను అర్బన్ గ్రీన్ పార్కులుగా పేర్కొన్నది. బహుళ అంతస్థుల భవనాల రూపంలో తక్కువ స్థలంలోనే అధిక 'బిల్ట్ అప్ ఏరియా' అందుబాటులోకి వచ్చినట్టు తెలిపింది. బహుళ అంతస్థుల భవనాల్లో నిలువుగా అందుబాటులోకి వచ్చిన విస్తీర్ణాన్ని మినహాయిస్తే గత 17 సంవత్సరాల్లో నిర్మాణాల కోసం మొత్తం 21 లక్షల ఎకరాలకుపైగా భూమి వినియోగం జరిగినట్టు అధ్యయనాలు చెప్తున్నాయి. అంటే రోజుకు సుమారు 350 ఎకరాల భూముల్లో నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇందులో 35 శాతం (7.5 లక్షల ఎకరాలు) వ్యవసాయానికి పనికిరాని భూములు, మిగతా 65 శాతం (14 లక్షల ఎకరాలు) పంట భూములు ఉన్నట్టు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అంటే.. 14 లక్షల ఎకరాల పొలాలు కాంక్రీట్ జంగల్‌గా మారిపోయాయన్న మాట. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటికేడు మూలధన వ్యయాన్ని (క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్) పెంచడం వల్ల 'బిల్ట్ అప్ ఏరియా' పెరిగినట్టు అధ్యయనాలు చెప్తున్నాయి. ఆర్బీఐ నివేదిక ప్రకారం 2005-06లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మూలధన వ్యయం కింద రూ.1.28 లక్షల కోట్లు ఖర్చు చేయగా.. 2022-23 నాటికి ఈ వ్యయం ఏకంగా రూ.11.92 లక్షల కోట్లకు పెరిగింది. ముఖ్యంగా 2019-23 మధ్య కాలంలో మూలధన వ్యయం భారీగా పెరిగినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ నిధులతో రోడ్లు, రైలు మార్గాలు, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రధానంగా జాతీయ రహదారులు నిర్మించినట్టు నివేదికలు చెప్తున్నాయి.


# ఐటి కొలువులకు కత్తెర ఏడాదిలో 69వేల మందికి ఉద్వాసన

న్యూఢిల్లీ : ఒకప్పుడు భారీగా డిమాండ్ ఉన్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) ఉద్యోగాలు ఇప్పుడు గాల్లో దీపంలా మారాయి. ఉన్న కొలువులపై వేటు పడుతుండగా.. మరోవైపు కొత్త నియామకాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. గడిచిన ఒక్క ఏడాదిలోనే భారత్‌కు చెందిన అగ్రశ్రేణీ నాలుగు ఐటి కంపెనీల్లో దాదాపు 70వేల ఉద్యోగాలు క్షీణించడమే ఇందుకు నిదర్శనం. దిగ్గజ టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా కంపెనీలు క్రితం ఆర్థిక సంవత్సరం 2023-24నకు సంబంధించిన ఆర్థిక ఫలితాలను వెల్లండించాయి. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఖ్యను వెల్లడించగా.. గడిచిన ఏడాదిలో నికరంగా 69,000 సిబ్బంది తగ్గినట్లు వాటి గణంకాల్లో వెల్లడయ్యింది. కాగా ఒక్క హెచ్‌సిఎల్‌లో మాత్రమే నికరంగా ఉద్యోగుల సంఖ్య 1,537 మేర పెరిగింది. దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టిసిఎస్‌లో ఒక్క ఏడాదిలోనే 13,249 మంది ఉద్యోగులు తగ్గి.. 2024 మార్చి ముగింపు నాటికి 6,01,546కు కుదించబడ్డారు. రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 3,43,234 నుంచి 3,17,240కి క్షీణించింది. ఈ కంపెనీలో ఏడాదిలోనే 25,994 మంది కోత పడ్డారు. మరో దిగ్గజ ఐటి కంపెనీ విప్రోలో 2023 మార్చి ముగింపు నాటికి 2,58,570 మంది సిబ్బంది ఉండగా.. ఈ ఏడాది మార్చి ముగింపు నాటికి 2,34,054కు కుదించబడ్డారు. దీంతో ఒక్క ఏడాదిలోనే 24,516 మంది ఉద్యోగులు తగ్గారు. టెక్ మహీంద్రాలోనూ నికరంగా 6,945 ఉద్యోగులు కుదించబడ్డారు. దేశీయ, అంతర్జాతీయంగా నెలకొన్న మందగమనం సంకేతాలు ఐటి కంపెనీలను బెంబేలెత్తిస్తున్నాయి. కాగా.. కంపెనీల రెవెన్యూ, లాభాలు భారీగా పెరిగినప్పటికీ పొదుపు చర్యల్లో భాగంగా సిబ్బందికి ఎసరు పెట్టడం గమనార్హం. ఇకపై మరింత తక్కువ వేతనాలకు ఫ్రెషర్లను తీసుకోవాలని టెక్ కంపెనీలు భావిస్తున్నాయి.



2024-25 ఆర్థిక సంవత్సరంలో టిసిఎస్ సుమారు 40 వేల మందిని, హెచ్‌సిఎల్ 10 వేల మంది, టెక్ మహీంద్రా 6 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ప్రకటించడం అభ్యర్థులకు కొంత ఊరట కలిగించే అంశం.

# బీఎస్ఎన్ఎల్ నుంచి చౌకైన రీఛార్జ్ ప్లాన్.....!




మీరు ఎక్కువ కాలం చెల్లుబాటుతో ప్రీపెయిడ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఎక్కువ ఖర్చు చేయకూడదనుకుంటే, బీఎస్ఎన్ఎల్ డబ్బుకు విలువైన ప్రీపెయిడ్ ప్లాన్‌ను కలిగి ఉంది.మీకు చెప్పబోయే ప్లాన్‌లో మీరు రూ. 800 కంటే తక్కువ ధరకే 300 రోజుల పూర్తి వ్యాలిడిటీని పొందుతారు. బీఎస్ఎన్ఎల్ సిమ్‌ని సెకండరీ నంబర్‌గా ఉపయోగిస్తున్న వారికి, ఈ నంబర్‌ను ఎక్కువ కాలం యాక్టివ్‌గా ఉంచాలనుకునే వారికి ఈ ప్లాన్ ఉత్తమ ఎంపిక. అటువంటి పరిస్థితిలో ఈ ప్లాన్ మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే టెన్షన్‌ను కూడా తొలగిస్తుంది. బీఎస్ఎన్ఎల్ రూ. 797 ప్రీపెయిడ్ ప్లాన్ గురించి మాట్లాడితే.. ఈ ప్లాన్‌లో కస్టమర్‌లు 300 రోజుల పూర్తి వ్యాలిడిటీని పొందుతారు. అంటే ధర, వ్యాలిడిటీని పరిశీలిస్తే ఈ ప్లాన్ రోజువారీ ఖర్చు దాదాపు రెండున్నర రూపాయల వరకు వస్తుంది. ఈ ప్లాన్‌ను ప్రారంభించినప్పుడు ఇది 365 రోజుల చెల్లుబాటును కలిగి ఉందని, అయితే కంపెనీ దాని చెల్లుబాటు వ్యవధిని తగ్గించింది. ఈ ప్లాన్‌లో కాలింగ్, డేటా, ఎస్ఎంఎస్ ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే ఒక షరతు ఉంది. దాని గురించి తెలుసుఎకుందాం. ఈ ప్లాన్‌లో కస్టమర్‌లు అపరిమిత కాల్‌లు, రోజువారీ 2జీబీ డేటా, రోజువారీ 100 ఎస్ఎంఎస్‌లను కూడా పొందుతారు. రోజువారీ డేటా పరిమితి ముగిసిన తర్వాత, ఇంటర్నెట్ వేగం 40%ఎవిజాం%కి తగ్గించబడుతుంది. కానీ షరతు ఏమిటంటే, ఈ ప్రయోజనాలన్నీ మొదటి 60 రోజులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఆ తర్వాత మీరు కాల్‌లను స్వీకరిస్తారు. మీ సిమ్ 300 రోజుల పాటు యాక్టివ్‌గా ఉంటుంది.

# మారుతి నుంచి మైక్రో ఎస్ యూవీ ఈవీ....!



దేశంలో కార్ల దిగ్గజం మారుతి సుజుకీ అనేక వేరియంట్లను తీసుకొచ్చి వినియోగదారుల మన్ననలను పొందింది. హ్యాచ్ బ్యాక్ నుంచి ఎలక్ట్రిక్ కారు వరకు అన్ని రకాల కార్లను అందుబాటులోకి తీసుకొస్తుంది.అయితే తాజాగా మైక్రో ఎస్ యూవీ ఎలక్ట్రిక్ కారును తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఈ తరహాలో టాటా పంచ్ ఈవీని వచ్చింది. కానీ ఇప్పుడు మారుతి సుజుకీ సైతం తన సత్తా నిరూపించుకునేందుకు మైక్రో ఎస్ యూవీని రెడీ చేస్తోంది. ఇది రిలీజ్ కావడానికి రెండు సంవత్సరాల సమయం పట్టే అవకాశం ఉంది. కానీ దీని గురించి వివరాలు అప్పుడే బయటకు వచ్చాయి. మారుతి మైక్రో ఎస్ యూవీ ఎలక్ట్రిక వివరాలు ఎలా ఉన్నాయంటే? పెట్రోల్, డీజిల్ కార్ల నుంచి ఎలక్ట్రిక్ కార్ల వైపు వినియోగదారుల మనసు మారుతోంది. దీంతో చాలా కంపెనీలు ఈవీ ఉత్పత్తుల విషయంలో కేర్ తీసుకుంటున్నారియ. కేంద్ర ప్రభుత్వం సైతం ఈవీల ఉత్పత్తులపై ట్యాక్స్ తక్కువగా విధించి ప్రోత్సహిస్తోంది. అయితే కొందరు ఎస్ యూవీ తో పాటు ఎలక్ట్రిక్ కార్లు కావాలనుకునే వారికి ఇప్పటికే టాటా పంచ్ ఈవీ అందుబాటులోకి వచ్చింది. దీని అమ్మకాలు ఎలా ఉన్నప్పటికీ మార్కెట్లో తమ వినియోగదారుల కోసం మారుతి సుజుకీ కొత్తగా మైక్రో ఎస్ యూవీ ఎలక్ట్రిక్ ను అందుబాటులోకి తీసుకురానుంది. మైక్రో ఎస్ యూవీ ఈవీ స్టైలీ బాక్సీ డిజైన్ ను కూడుకొని ఉంది. ఇది రిలీజ్ కావడానికి రెండు సంవత్సరాల సమయం పట్టే అవకాశం ఉంది. కానీ దీని గురించి వివరాలు అప్పుడే బయటకు వచ్చాయి. మారుతి మైక్రో ఎస్ యూవీ ఎలక్ట్రిక వివరాలు ఎలా ఉన్నాయంటే? పెట్రోల్, డీజిల్ కార్ల నుంచి ఎలక్ట్రిక్ కార్ల వైపు వినియోగదారుల మనసు మారుతోంది. దీంతో చాలా కంపెనీలు ఈవీ ఉత్పత్తుల విషయంలో కేర్ తీసుకుంటున్నారియ. ఇందులో 1.2 లీటర్ నేచురల్ ఆస్పిరేటెడ్ పెట్రోల్ తో పాట టర్బో ఇంజిన్ కూడా ఉండే అవకాశాలున్నాయి. సేఫ్టీ కోసం 6 ఎయిర్ బ్యాగ్స్, 360 డిగ్రీ కెమెరా వంటి ఫీచర్లు ఉండనున్నాయి. దీనిని రూ.6 లక్షల ప్రారంభ ధరలతో విక్రయించే అవకాశాలు ఉన్నాయి. దీని డిజైన్ ఫోర్డ్ లేదా గ్రాండ్ విటారా మాదిరిగా ఉండే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం మైక్రో ఎస్ యూవీ ఈవీ తయారవుతోంది. దీనిని 2026 సంవత్సరంలో మార్కెట్లోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ కార్ల హవా రోజురోజుకు పెరుగుతుండడంతో మారుతి నుంచి మిడిల్ క్లాస్ పీపుల్స్ కోసం ఈ మోడల్ ను అందుబాటులోకి తెస్తోంది. ఇప్పటికే హ్యాచ్ బ్యాక్ కార్లతో పాటు పలు ఎస్ యూవీలను అందుబాటులోకి తీసుకొచ్చిన మారుతి ఇప్పడు ఎలక్ట్రిక్ విభాగంలోనూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తోంది.

# ప్రతి నెలా రూ. 5000 చాలు....

## అతి తక్కువ సమయంలోనే కోటీశ్వరులవడం ఖాయం




ఇటీవల కాలంలో అందరూ మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు పెడుతున్నారు. దానిలో రిస్క్ ఉంటుందని తెలిసినా కూడా దీర్ఘకాలంలో అధిక రాబడి వస్తుందన్న నమ్మకంతో అందరూ పెట్టుబడులు పెడుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ లో కూడా సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్(ఎస్ఐపీ)లో అధికంగా పెట్టుబడులు పెడుతున్నారు. ప్రతి ఒక్కరికీ ఆర్థిక లక్ష్యాలు ఉంటాయి. వాటిని అందుకోడానికి జీవితాంతం కష్టపడుతుంటారు. అయితే ఆ లక్ష్యాలను అధిగమించాలంటే అందుకు తగిన ప్రణాళిక, ఆ ప్రణాళికకు తగిన కార్యాచరణ ముఖ్యం. కేవలం మన ఉద్యోగం చేయడం ద్వారా వచ్చే సంపాదనతోనే అన్ని సాధించలేం. కొంత డబ్బును తెలివిగా పెట్టుబడులు పెట్టడం కూడా తెలుసుకోవాలి. ఇటీవల కాలంలో అందరూ మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు పెడుతున్నారు. దానిలో రిస్క్ ఉంటుందని తెలిసినా కూడా దీర్ఘకాలంలో అధిక రాబడి వస్తుందన్న నమ్మకంతో అందరూ పెట్టుబడులు పెడుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ లో కూడా సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్(ఎస్ఐపీ)లో అధికంగా పెట్టుబడులు పెడుతున్నారు. ఈ క్రమంలో కనీసం ఒక కోటి రూపాయలను ఎస్ఐపీ ద్వారా సంపాదించడానికి మన ప్రణాళిక ఎలా ఉండాలి? ఏ విధంగా పెట్టుబడులు పెట్టాలి? తెలుసుకుందాం.

**డిమాండ్ పెరిగింది..**

మన దేశంలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఏకమొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లను (ఎస్ఐపీలు) ఇష్టపడతారు, ఎందుకంటే ఎస్ఐపీలు సాధారణ టైం పీరియడ్లో తక్కువ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తాయి. అంతేకాక దీర్ఘకాలంలో అధిక సంపదను నిర్మించడానికి ఉపయోగపడతాయి. ప్రత్యేకంగా ఏకమొత్తంలో ఒకేసారి పెట్టుబడి పెట్టలేని వారికి ఇవి బెస్ట్ ఆప్షన్. దీనిలో నెలకు రూ.100 చొప్పున కూడా పెట్టుడి పెట్టొచ్చు.

**ఎస్ఐపీ అంటే ఏమిటి?**

సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) అనేది ఒక రకమైన పెట్టుబడి పథకం. ఇది పెట్టుబడిదారుడిని మ్యూచువల్ ఫండ్ పథకంలో క్రమం తప్పకుండా నిర్దిష్ట మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ఎస్ఐపీ పెట్టుబడులు వారం, నెలవారీ, త్రైమాసిక లేదా సంవత్సరానికి ఒకసారి చేయవచ్చు. కొన్ని మ్యూచువల్ ఫండ్ హౌస్‌లు రోజువారీ ఎస్ఐపీలను కూడా అనుమతిస్తాయి. ఇవి కాంపౌండింగ్ సూత్రం ఆధారంగా మీ పెట్టుబడులను మంచి ఆదాయంగా మారుస్తాయి.

ఉదాహరణకు, 12 శాతం వార్షిక రాబడిని ఊహిస్తే, నెలకు రూ. 1,000 ఎస్ఐపీ మీకు 10 సంవత్సరాలలో రూ. 2.32 లక్షల విలువైన సంపదను పోగుచేయడంలో సహాయపడుతుంది. అదేవిధంగా, రూ. 5,000, రూ. 10,000, రూ. 15,000 ఎస్ఐపీలు రూ. 1 కోటి కార్పస్ ఫండ్‌ను నిర్మించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటాయి. మీరు మీ పెట్టుబడులను ఎక్కువ కాలం కొనసాగిస్తే, మీరు సులభంగా కోటీశ్వరులుగా మారవచ్చు.

**రూ. 5,000తో రూ. కోటి..**

మీరు మ్యూచువల్ ఫండ్ ఎస్ఐపీలో నెలకు రూ. 5,000 పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే, 26 సంవత్సరాలలో మీరు రూ. 1 కోటి కార్పస్‌ను సేకరించవచ్చు. ఇక్కడ వడ్డీ రేటు, సంవత్సరానికి 12 శాతం వద్ద స్థిరంగా ఉంటుందని అనుకుందాం. 26 సంవత్సరాలలో, మీ మొత్తం పెట్టుబడి రూ. 15,60,000 అయితే మీరు రూ. 91,95,560 రాబడిని అందుకుంటారు. 26 సంవత్సరాల తర్వాత మొత్తం కార్పస్ ఫండ్ రూ. 1,07,55,560కి పెరుగుతుంది. రూ. 10,000తో రూ. 1 కోటి కార్పస్.. ఏడాదికి 12 శాతం వడ్డీ రేటును అంచనా వేసుకుని రూ.10,000 నెలవారీ ఎస్ఐపీతో రూ.1 కోటి లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో చూద్దాం. 20 సంవత్సరాలలో, మీ పెట్టుబడి రూ. 24,00,000, దీర్ఘకాలిక మూలధన లాభాలు రూ. 75,91,479, మెచ్యూరిటీ మొత్తం రూ. 99,91,479 (సుమారు రూ. 1 కోటి) ఉంటుంది. మన దేశంలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఏకమొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లను (ఎస్ఐపీలు) ఇష్టపడతారు, ఎందుకంటే ఎస్ఐపీలు సాధారణ టైం పీరియడ్లో తక్కువ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తాయి. అంతేకాక దీర్ఘకాలంలో అధిక సంపదను నిర్మించడానికి ఉపయోగపడతాయి.

# చైనాలో పర్యటిస్తున్న ఎలాన్ మస్క్....!



టెస్లా సీఈవో ఎలాన్ మస్క్.. తన భారత పర్యటనను వాయిదా వేసుకుని చైనాలో పర్యటిస్తున్నారు. వాస్తవానికి ఇండియాలో పర్యటించాల్సింది ఉంది.. కానీ ఆదివారం అకస్మాత్తుగా చైనాను సందర్శించారు. ఎలక్ట్రిక్ వాహనాల పరంగా చైనా రెండవ అతిపెద్ద మార్కెట్ కలిగి ఉన్న సంగతి తెలిసిందే.. వార్తా సంస్థ రాయిటర్స్ తెలిపిన వివరాల ప్రకారం.. మస్క్ పర్యటనకు సంబంధించిన విషయాలు తెలిసిన ఇద్దరు వ్యక్తులు చెప్పారు. ఎలోన్ మస్క్ తన ఇండియా పర్యటన వాయిదా పడిన వారం రోజుల తర్వాత చైనా పర్యటనకు వెళ్లారని చెప్పారు. ఇండియాలో అతను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలుసుకుని, భారత మార్కెట్లోకి ప్రవేశించే ప్రణాళికలను ప్రకటించవలసి ఉందన్నారు. చైనాలో టెస్లా కార్లకు ఇటీవల గిరాకీ తగ్గింది. పోటీ సంస్థల నుంచి అందుబాటు ధరలో కార్లు మార్కెట్లోకి వచ్చాయి. దీంతో ఇటీవల టెస్లా తమ కార్ల ధరలను గణనీయంగా తగ్గించింది. ఈ తరుణంలో మస్క్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్ సాఫ్ట్‌వేర్, దేశం యొక్క ఆటోమేటెడ్ డ్రైవింగ్ సాంకేతికత కోసం అల్గారిథమ్‌లను రూపొందించడం గురించి చర్చించడానికి ఎలోన్ మస్క్ చైనాను సందర్శించినట్లు ఈ విషయంపై అవగాహన ఉన్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు చెప్పినట్లు రాయిటర్స్ పేర్కొంది.

### రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ..

# తస్మాత్ జాగ్రత్త: మంత్రి పొన్నం



అక్కన్నపేట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని రాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మద్దతుగా భారీ ర్యాలీ అనంతరం కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%ౌ% రెండు పర్యాయాలు కేంద్రంలో పాలన సాగించిన బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో కులం పేరుతో ప్రజలను విభజించి రాజ్యాంగానికి తూట్లు పొడిచే దుశ్చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిన బిజెపి సర్కార్ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని మండిపడ్డారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలో తీసుకురావాలని పిలుపునిచ్చారు. మచ్చలేని స్వార్థపరుడైన వెలిశాల రాజేందర్రావును పార్లమెంటుకు పంపాలని కోరారు. హుస్నాబాద్ నుండి జనగాం వరకు ఫోర్ లైన్ల రోడ్డు నిర్మాణానికి తనను పార్లమెంటుకు పంపిస్తే తప్పకుండా ఇక్కడి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తానని పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు తెలిపారు. గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తిచేసి రైతాంగానికి నీళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుందని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతులు తీసుకొని పనులు సైతం ప్రారంభించబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అభివృద్ధికి నిధులు లేక గల్లాపెట్ట ఖాళీ చేసిన ఘనుడు కేసీఆర్ అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజా పాలన దిశగా రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు చిల్లర మల్లారం మాటలు మానుకోవాలని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కాంగ్రెస్ పార్టీ త్యాగాలను పార్టీలు మర్చిపోయిన ప్రజలు మర్చిపోలేరని గుర్తు చేశారు. భారతదేశ రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే రక్షణ కవచంగా ప్రజలకు అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అక్కన్నపేట మండలానికి ఎన్ని నిధులతో అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. మతాల పేరుతో ,కులాల పేరుతో, దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేసే బిజెపి పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరంగా ఓడించాలని రాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో అధ్యక్షులు శివయ్య, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ధరావత్ తిరుపతి నాయక్, ఎండి అక్బర్ పాషా, పొడిశెట్టి వెంకటయ్య, గంగారపు అనిల్ కుమార్ పాంద్రాల దాము, బండి కుమార్, బుర్ర ప్రభాకర్, బద్దం రాజిరెడ్డి, చింతల మల్లారెడ్డి, చింతల బాలరాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### మోదీ, రేవంత్ మిలాఖత్ కాకపోతే..

# ఆర్ ట్యాక్స్‌పై విచారణకు ఈడీ, ఐటీని దించాలి

### : కొత్తగూడెం సభలో కేసీఆర్ డిమాండ్



ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ మిలాఖత్ కాకపోతే వెంటనే ఆర్ ట్యాక్స్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇన్‌కం ట్యాక్స్‌ను విచారణ కోసం రంగంలోకి దించాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు డిమాండ్ చేశారు. బస్‌యాత్ర మంగళవారం కొత్తగూడెం చేరుకున్నది. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడుతూ.. 'ఇవాళ నరేంద్ర మోదీ మన తెలంగాణకు వచ్చిండు. ఆందోల్‌లో ఒక సభలో మాట్లాడిండు. రేవంత్‌రెడ్డి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నడని మాట్లాడుతున్నడు. అది నిజమే అయితే.. మీ ఇద్దరు మిలాఖత్ కాకపోతే ముఖ్యమంత్రిపై వెంటనే విచారణ ఆదేశించాలి. వెంటనే ఈడీని దించు. ఐటీని దించు. ఎక్కడెక్కడ దొంగతనం జరుగుతుందో పట్టుకో. అదిచేతకాదు నరేంద్ర మోదీ. మీదికి నాటకాలు ఆడతారు కానీ.. ఖచ్చితంగా ఇవాళ ఇద్దరూ ఒక్కటే. ఎవరికి ఓటు వేసినా గోదావరిలో పారేసినట్లే తప్పా.. మన రాష్ట్రానికి వచ్చిన లాభం ఏమీ లేదు' అంటూ కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**ఘోరమైన కార్యక్రమాలు చేస్తున్నరు..**

'మీ బిడ్డగా.. ఆ నాడు తెలంగాణ రాష్ట్రం తెస్తా అని చెప్పిన. ఇదే కొత్తగూడానికి నేను చాలాసార్లు వచ్చిన. వందలాది సభలు పెట్టినం. ఆ నాడు నా వెంట ఎవరూ లేకపోయినా.. నా ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం తెచ్చిన. తెచ్చిన తెలంగాణలో కులం, మతం, ఎలాంటి వివక్ష లేకుండా అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని బ్రహ్మాండంగా తీసుకొనిపోయాం. శాంతిభద్రతలు అద్భుతంగా ఉండేవి. ఏ ఒక్కనాడు హిందువులు, ముస్లింల మధ్య కొట్లాటలు జరుగలేదు. ఏ రకమైన అలజడి జరుగలేదు. కానీ ఈ రోజు మాట్లాడితే హిందువు ముస్లిం అని మాట్లాడుకుంటూ ప్రజల్లో విద్వేషం నింపుకుంటూ ఘోరమైన కార్యక్రమాలు చేస్తున్నరు. అందకే మీ అందరిని ప్రార్థించేది. దయచేసి.. ముఖ్యంగా.. విద్యావంతులు, విద్యార్థులు, మేధావుల నా మాటలపై చర్చ చేయాలి. నేను చెప్పేది నిజమా కాదా?.. ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుంది ? ఈ రాష్ట్రాన్ని ఎవరు కాపాడాలి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నా'నన్నారు.

**బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి..**

'సోదరులారా అందరూ అనేక ప్రాంతాల నుంచి వచ్చారు. అందరికీ ధన్యవాదాలు. చాలా ఆవేశపూరితమైన స్వాగతం పలికారు. ఖచ్చితంగా ఈ చారిత్రక సందర్భంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే.. తెలంగాణ నదుల నీళ్లు తెలంగాణకు దక్కుతయ్. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తెలంగాణకు వస్తయ్. కాబట్టి ఈ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి కవితను.. ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్‌రావును గెలిపించాలని కోరుతున్నా. ఇందాక ఖమ్మం నుంచి కొత్తగూడెం వస్తుంటే.. కార్లు, ట్రాక్టర్లు, జీపులు, ఆటోలో పోయేవారంతా అందరూ జై కేసీఆర్ అని విక్టరీ సింబల్ చూపిస్తున్నరు. కాంగ్రెస్ కథ అయిపోయింది. బీజేపీ కథ కూడా అయిపోయింది. బ్రహ్మాండమైన మెజారిటీతో బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాలి. నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కుల గురించి పోరాడుతూనే ఉంటా'నని కేసీఆర్ స్పష్టం చేశారు.

### సైనికుడిలా పనిచేసి...

# సమస్యలన్నీ పరిష్కరిస్తా...

### : నీలం మధు



**- నిజాంపూర్ నుంచి కోల్కూరు, మొట్ పల్లి వరకు బైక్ ర్యాలీ**

**- TSIIC చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు నిర్మల జగ్గారెడ్డి, పుల్లిమామిడి రాజుతో రోడ్ షో**

**నిజాంపూర్:** లోక్‌సభ ఎన్నికల్లో తనను గెలిపిస్తే, సైనికుడిలా పనిచేసి, సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ మెదక్ లోక్‌సభ అభ్యర్థి నీలం మధు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని నిజాంపూర్ నుంచి కోల్కూరు, మొట్‌పల్లి వరకు బైక్ ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నేత పులి మామిడి రాజుతో కలిసి నీలం మధు రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా నీలం మధు కొల్కూరు, మొట్పల్లి కార్నర్ మీటింగ్‌లలో మాట్లాడారు. ఈ ఎన్నికల తర్వాత అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నాడు పేదలకు అసైన్డ్ భూములు, ఇండ్లు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని నీలం మధు చెప్పారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని, యువతకు మరింత మేలు జరగనుందని అన్నారు. ఎన్నికల్లో తనను గెలిపించి, పార్లమెంటుకు పంపాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, సెల్వ రాజు, లక్ష్మారెడ్డి, సంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 ఏళ్లలో చేయని అభివృద్ధి 5 ఏళ్లలో చేశా: స్మృతి ఇరాని



ఉత్తర్ ప్రదేశ్‌లోని అమేథీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కేంద్ర మంత్రి, సిట్టింగ్ బిజెపి ఎంపి స్మృతి ఇరాని సోమవారం తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి నిషా అనంత్ సమక్షంలో ఆమె నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. గౌరీగంజ్‌లోని బిజెపి కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు మూడు కిలోమటర్ల రోడ్‌షో ఆమె నిర్వహించారు. ఆమె వెంటన మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఇతర బిజెపి నాయకులు ఉన్నారు. జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌కు 200 మీటర్ల దూరంలో రోడ్‌షో ముగిసింది. రోడ్‌షోలో ఉత్తర్ ప్రదేశ్ మంత్రి మయాంకేశ్వర్ శరణ్ సింగ్, స్మృతి ఇరానీ భర్త జుబిన్ ఇరానీ కూడా పాల్గొన్నారు. నామినేషన్ వేసిన అనంతరం స్మృతి ఇరాని విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఐదేళ్ల క్రితం అమేథీ ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు దక్కిందని చెప్పారు. 50 ఏళ్లలో సాధ్యం కాని అభివృద్ధిని ఈ ఐదేళ్లలో సాధించానని ఆమె తెలిపారు. 2014, 2019లో అమేథీకి ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పిస్తూ కనపడని ఎంపి కారణంగా అమేథీ రైతులు 15 ఏళ్ల పాటు ఎరువుల కోసం లాఠీ దెబ్బలు తినవలసి వచ్చిందని చెప్పారు. కాని ప్రధాని మోడీ చొరవ కారణంగా అమేథీలోనే ఎరువుల కేంద్రం నిర్మాణం జరిగిందని ఆమె చెప్పారు. అమేథీలో 1.14 లక్షల మంది పేదలకు ఇళ్లను అందచేశామని, 4 లక్షల పేద కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించామని, 1.5 లక్షల ఇళ్లకు కరెంట్ కనెక్షన్లు వచ్చాయని, 4.20 లక్షల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ప్రయోజనాలు లభిస్తున్నాయని ఆమె తెలిపారు. 2019లో కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న అమేథీ లోక్‌సభ స్థానాన్ని రాహుల్ గాంధీ నుంచి స్మృతి ఇరాని కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తన అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు. మే 20న ఐదవ దశలో అమేథీలో పోలింగ్ జరగనున్నది. కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ గాంధీ పోటీపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది.

# మహారాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియాపై కేసు

ముంబై: కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు సంబంధించిన డీప్ ఫేక్ వీడియోను షేర్ చేశారని ఆరోపిస్తూ మహారాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా హ్యాండిల్‌తోపాటు 16 మందిపై ముంబై పోలీసులు కేసు నమోదు చేసినట్లు మంగళవారం పోలీసులు వెల్లడించారు. ఆ ఫేక్ వీడియాలో అమిత్ షా ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసిలకు చెదిన రిజర్వేషన్ హక్కులను రద్దు చేస్తామని ప్రకటించినట్లు సృష్టించారు. ముంబై బిజెపి నాయకుడు ప్రతీప్ కార్పే సోమవారం బాంద్రా కుర్లా కాంప్లెక్స్ సైబర్ పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు అధికారి ఒకరు తెలిపారు. కేంద్ర హెూం మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షాను అప్రతిష్ట పాల్జేసేందుకు ఈ డీప్ వీడియోను సృష్టించి



దాన్ని ఇంటర్‌నెట్‌లో నిందితులు విస్తృతంగా ప్రచారం చేశారని కార్పే తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ డీప్ ఫేక్ వీడియాలో అమిత్ షా ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఓబిసిల రిజర్వేషన్ హక్కులను రద్దు చేస్తామంటూ ప్రకటించినట్లు సృష్టించారని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ డీప్‌ఫేక్ వీడియోకు మూలాధారమైన అసలు వీడియోలో అమిత్ షా చెప్పిన సంభాషనలు వేరే విధంగా ఉన్నాయి. బిజెపి అధికారంలో వస్తే ముస్లింలకు రాజ్యాంగపరంగా కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేసి ఆ హక్కును తెలంగాణలోని ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఓబిసిలకు అందచేస్తామని అమిత్ సా ప్రకటించడం ఓరిజినల్ వీడియోలో ఉంది. అమిత్ షా ప్రసంగాన్ని డీప్ ఫేక్ వీడియోగా సృష్టించిన నిందితులు దాన్ని వివిధ సోషల్ మీడియా వేదికలపై విస్తృతంగా పంపిణీ చేశారని కార్పే తెలిపారు. వెంటనే ఈ డీప్ ఫేక్ వీడియోను ఇంటర్‌నెట్ నుంచి తొలగించి నిందితులపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు.

# ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై జెడిఎస్ సస్పెన్షన్ వేటు

బెంగళూరు: అశ్లీల వీడియోల కుంభకోణంలో చిక్కుకున్న తమ హసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణను జెడి(ఎస్) మంగళవారం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ సస్పెన్షన్ తక్షణమే అమలులోకి వస్తుందని పార్టీ తెలిపింది. జెడి(ఎస్) కోర్ కమిటీ మంగళవారం హుబ్బలిలో సమావేశమై ప్రజ్వల్ రేవణ్ణ స్పెన్షన్‌కు సిఫార్సు చేసింది. వెంటనే పార్టీ జాతీయ అధ్యక్షుడు హెచ్ దేవె గౌడ దీన్ని అమలు చేశారు. కాగా..ప్రజ్వల్ రేవణ్ణ మాజీ ప్రధాని దేవెగౌడ మనవడే కావడం విశేషం. ప్రజ్వల్ రేవణ్ణ మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాతోపాటు మీడియాలో విస్తృతంగా చలామణిలో ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ పరిణామం పార్టీని, పార్టీ నాయకత్వాన్ని తీవ్ర ఇబ్బందికర పరిస్థితిలోకి నెట్టివేసిందని సస్పెన్షన్ ఉత్తర్వులలో పార్టీ పేర్కొంది. ఈ శృంగార లీలలకు సబంధించిన వీడియోల దర్యాప్తు కోసం కర్నాకటలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కెఆర్



శివకుమార్ సంతకం చేసిన సస్పెన్షన్ ఉత్తర్వును జెడి(ఎస్) జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు మీడియాకు విడుదల చేశారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com